https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 237 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 14
ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | మంగళవారం, మే 05, 2026

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ

బెంగాల్లో పాగా వేసిన బీజేపీ..మట్టి కరిచిన మమతా బెనర్జీ

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం

తమిళనాట విజయ్ కొత్త కిరటం



02

### ఐదు రాష్ట్రాల్లో
# చారిత్రక ఎన్నికలు

భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు 02

భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు

బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం

అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం

తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా

బీజేపీ కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



### ద్రవిడ పార్టీల పాలనకు
# చరమగీతం
## తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతం



అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ

మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు

తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం

ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి

పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు





చెన్నై, మే4(ప్రజా ప్రతిభ): తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుండా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా మిగతా 2లో..

### బెంగాల్లో బీజేపీ స్పష్టమైన
# ఆధిక్యం

సర్ ప్రక్రియతో ఓట్లను దొంగిలించిన బీజేపీ


సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు



**కోల్‌కతా, మే4(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో భాజపా 190 స్థానాల్లో ముందంజలో ఉండడంతో అక్కడ బిజెఇప ప్రభుత్వ ఏర్పాటు దాదాపుగా ఖాయమయ్యింది. ఈ క్రమంలో సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భాజపా ఓట్లను దొంగిలించిందని ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల మిగతా 2లో..

### మోడీ నాయకత్వానికి
# ప్రజల మద్దతు

ఎన్నికల ఫలతాలపై సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, మే4(ప్రజా ప్రతిభ):** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికలమిగతా 2లో..

# నెల్లూరు జిల్లాలో మహానాడు

మహానాడు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి



**నెల్లూరు, మే4(ప్రజా ప్రతిభ):** తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈ సారి నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ వెల్లడించారు. మహానాడును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మహానాడును ఇఫ్కోసెజ్‌లో నిర్వహించాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. అక్కడ మిగతా 2లో..

### కేరళంలో యూడీఎఫ్‌కు
# పూర్తి ఆధిక్యం

కేరళ కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు

కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిన కేసీ వేణుగోపాల్

ప్రజలు మార్పు కోరుకున్నారన్న శశిథరూర్



**తిరువనంతపురం, మే4(ప్రజా ప్రతిభ):** కేరళం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ప్రస్తుతం యూడీఎఫ్ 97 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, అధికార ఎల్‌డీఎఫ్ 42 సీట్లలో లీడింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో యూడీఎఫ్ విజయం తథ్యంగా కనిపిస్తోంది. దీంతో కేరళం తదుపరి సీఎం ఎవరనే చర్చ మొదలైంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత, కేరళంకు చెందిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్ స్పందించారు. రాష్ట్రంలో ఓటర్లు మార్పు కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని శశిథరూర్ తెలిపారు. పాలన మిగతా 2లో..

### నటులు తలచుకుంటే
# చరిత్ర సృష్టిస్తారు

విజయ్‌కు ఎమ్మెల్యే బాలకృష్ణ అభినందనలు



**అమరావతి, మే4(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు ఎన్నికల ఫలితాలపై హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ స్పందించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో విజయం సాధించిన బీజేపీ, ఎన్డీఏ కూటమి పార్టీలకు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సారథ్యంలోనే నూతన భారత నిర్మాణం సాధ్యం అవుతుందని అన్నారు. ఈ ఘన విజయాన్ని సాధించిన ఎన్డీఏ కూటమికి విజయాభినందనలు తెలియజేశారు. మరోవైపు తమిళనాడు మిగతా 2లో..



## అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

జలుక్‌బరి నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో సీఎం గెలుపు

**గువాహటి, మే4(ప్రజా ప్రతిభ):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని మిగతా 2లో..

### తిరుపతి జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం


ఆగివున్న లారీని ఢీకొన్న అంబులెన్స్

రోగి సహా నలుగురు దుర్మరణం



**శ్రీకాళహస్తి, మే4(ప్రజా ప్రతిభ):** తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని అంబులెన్స్ ఢీకొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాళహస్తి సమీపంలోని మిగతా 2లో..

# బెంగాల్‌లో పాగా వేసిన బీజేపీ



205 సీట్లతో భారీ విజయం నమోదు

మట్టి కరిచిన మమతా బెనర్జీ టిఎంసి

వ్యూహాత్మక ప్రణాళికతో కాషాయదళం విజయం

కోల్‌కతా, మే4(ప్రజా ప్రతిభ): బెంగాల్ దంగల్‌లో బిజెపి గెలిచింది. అనుకున్నట్లుగానే మమతను మట్టి కరిపించింది. టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు. మొత్తం 293 స్థానాల్లో 205 స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. మమతా బెనర్జీ పార్టీ 85 స్థానాలకు పరిమితం అయ్యింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో మిగతా 2లో..

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721

ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం తెలుగు దినపత్రిక

# ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక



పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ దాదాపు 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ఇదే తొలిసారి. వీఎస్ బాబు గతంలో డీఎమ్‌కే, ఏఐఏడీఎమ్‌కే పార్టీల్లో సేవలందించారు. 2006-11 మధ్య పురసవల్కం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2011 వరకూ డీఎమ్‌కే ఉత్తర చెన్నై డిస్ట్రిక్ట్ సెక్రటరీగా కూడా ఉన్నారు. 2011 నాటి ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. ఆ ఎన్నికల్లో సీఎం స్టాలిన్‌కు మెజారిటీ తగ్గడంతో విమర్శల పాలయ్యారు. అనంతరం అన్నాడీఎమ్‌కేలో చేరారు. ఈ ఏడాది నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీలో చేరారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టిన విజయ్ సారథ్యంలోని టీవీకే విజయపథంలోకి దూసుకెళ్తోంది. అయితే మెజారిటీకి 118 సీట్లు అవసరమవుతాయి. మెజారిటీ తగ్గిన పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఏయే పార్టీలతో సంప్రదింపులు జరిపే అవకాశం ఉందనే దానిపై తాజాగా సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకునేది లేదని టీవీకే ఇంతకుముందే ప్రకటించింది. అయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ఊరందూరు హైవేపై ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కోల్‌కతా నుంచి ఓ రోగిని చికిత్స నిమిత్తం బెంగళూరు అంబులెన్స్‌లో తరలిస్తుండగా.. ఓరందూరు వద్ద హైవే పక్కన నిలిపి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టింది. అంబులెన్స్‌లో డ్రైవర్‌తో సహా ఆరుగురు ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నాయుడుపేట - రేణిగుంట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి మండలం ఊరందూరు వద్ద ఆగి ఉన్న లారీని అంబులెన్స్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అంబులెన్స్‌లో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కతా నుంచి ఒక రోగిని మెరుగైన చికిత్స నిమిత్తం బెంగళూరులోని ఓ ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై అప్పటికే నిలిపి ఉంచిన లారీని అంబులెన్స్ వెనుక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి అంబులెన్స్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న రోగితో పాటు ఆయనకు సహాయకులుగా ఉన్న మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారని ప్రాథమిక సమాచారం. వీరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. అంబులెన్స్ డ్రైవర్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న శ్రీకాళహస్తి పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించారు.

## మోడీ నాయకత్వానికి ప్రజల మద్దతు

(మొదటిపేజీ తరువాయి)



ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల కు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, 'వికసిత భారత్' దార్శనికతకు ఇది బలమైన మద్దతని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తితో దూసుకెళ్తున్న ఎన్డీఏ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ మరింత బలోపేతం అవుతుందని ఉద్ఘాటించారు.

## నటులు తలచుకుంటే చరిత్ర సృష్టిస్తారు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ఫలితాలపై బాలయ్య స్పందిస్తూ తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావును స్మరించుకున్నారు. నటుడు తలచుకుంటే చరిత్రను తిరగరాయగలడని తమిళనాట ఎంజీఆర్, తెలుగునాట ఎన్టీఆర్ నిరూపించారని గుర్తు చేశారు. మళ్లీ ఆ ప్రభంజనాన్ని స్ఫురణకు తెచ్చిన సోదరుడు విజయ్‌ను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. తమిళ ప్రజలు తనపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చటమే లక్ష్యంగా ముందుకు సాగాలని బాలకృష్ణ అభిలషించారు.

# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

**భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు**

**భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు**

**బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి**

**గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం**

**అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం**

**తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా**

**బీజేపీ కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ**

**న్యూఢిల్లీ, మే4(ప్రజా ప్రతిభ):** ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు.

# నెల్లూరు జిల్లాలో మహానాడు

(మొదటిపేజీ తరువాయి)

రెండు వేల ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్నామని.. ఈ నెల 6వ తేదీన పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రాష్ట్రం, ప్రజల భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలను మహానాడులో తీసుకుంటామని.. ప్రజలకు పలు హామీలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మహానాడుకు రానున్నారని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం



నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు. అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. 'మహానాడు ఎక్కడ పెట్టాలో చెప్పటానికి వైసీపీ నేతలు ఎవరు? మా పార్టీ అధినేత నిర్ణయిస్తారు' అని అన్నారు. వైసీపీ తీరు మార్చుకోకపోతే ఆ పదకొండు సీట్లు కూడా ఈసారి రావని.. జనం గుండు సున్నా పెడతారంటూ మంత్రి నారాయణ హెచ్చరించారు.

# బెంగాల్‌లో పాగా వేసిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపు దార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్ స్థాయిలో 300 ఓట్లను సమీకరించగల వారికే టికెట్లు కేటాయించింది. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మూడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ్' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10-15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30-60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశించారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టినట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణెళి లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది.

2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజక వర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు క్లెళం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

**అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ**

**బెంగాల్లో పాగా వేసిన బీజేపీ..మట్టి కరిచిన మమతా బెనర్జీ**

**కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం**

**తమిళనాట విజయ్ కొత్త కెరటం**

**న్యూఢిల్లీ, మే4(ప్రజా ప్రతిభ):** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యూడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యూడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్‌డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరీలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస్9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు.

## బెంగాల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యం



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. 'ఏజెంట్లు, అభ్యర్థులు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఇది భాజపా పథకం. మొదటి రెండు, మూడు రౌండ్లలో వారే ఆధిక్యంలో ఉన్నట్లుగా చూపిస్తారని నేను ముందు నుంచి చెబుతూనే ఉన్నాను. కొన్నిచోట్ల రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ఆపేశారు. టీఎంసీని అణచివేసేందుకు కేంద్ర బలగాలను బలవంతంగా ఉపయోగిస్తున్నారు. సీట్ల ఆధిక్యంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల సంఘం కేంద్ర బలగాలతో కలిసి ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. రాష్ట్ర పోలీసులు కూడా కేంద్ర బలగాలకు పూర్తిగా లొంగిపోయారు' అని మమత ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఏజెంట్లు, కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఇంకా చాలా రౌండ్లు ఉన్నాయని.. తుది ఫలితాల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. 293 సీట్లకు ఓట్ల లెక్కింపు జరుగుతుండగా.. 190 స్థానాల్లో భాజపా ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 97 స్థానాల్లో, కాంగ్రెస్ 1 చోట ఆధిక్యంలో ఉన్నాయి.

ఈ క్రమంలో ఎన్నికల కౌంటింగ్‌కు ముందు బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ కోతలు చోటు చేసుకున్నాయన్నారు. సీసీ టీవీలు కూడా ఆఫ్ అయ్యాయని పేర్కొన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లు ఉంచిన ప్రదేశాలకు వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఇవన్నీ బీజేపీ అదేశాల మేరకే జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితులు నెలకున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ పార్టీ కార్యకర్తలకు సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని వారికి సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అలాగే సీసీ టీవీ ఫుటేజ్ కోసం అధికారులను డిమాండ్ చేయాలని కేడర్‌ను పశ్చిమ బెంగాల్ సీఎం కోరారు. మరోవైపు కోల్‌కతాలోని ఖుదీరామ్ అనుశిలిని స్టేడియంలో కెమెరా ఆఫ్ చేసి ఉన్న కంప్యూటర్ స్క్రీన్ వీడియోను మమత కేబినెట్‌లోని మంత్రి శశి పంజా తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. వీడియో ఆఫ్ చేసిన ఫుటేజ్ తమకు చూపించాలని అధికారులను తాము డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు. శ్యామ్‌పుకూర్ అసెంబ్లీ స్థానం నుంచి టీఎంసీ అభ్యర్థిగా శశి పంజా బరిలో నిలిచారు.

## కేరళంలో యూడీఎఫ్‌కు పూర్తి ఆధిక్యం

(మొదటిపేజీ తరువాయి)

పట్ల మరింత నిర్మాణాత్మకమైన, దూరదృష్టితో కూడిన విధానం వైపు ఓటర్లు మారుతున్నట్లు ఈ తీర్పు సూచిస్తుందన్నారు. పాలక కూటమికి చెందిన కొందరు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేశారు. వారికి ఓటు వేయడం అంటే, దుష్పరిపాలన కొనసాగడమేనని ప్రజలు గ్రహించారు. ఇది ఓటర్ల విచక్షణకు అద్భుతమైన సంకేతం. ఫలితం ఊహించిన దానికంటే మెరుగ్గా ఉంది. ఇక్కడ సునాయాసంగా మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలం. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయం నాకు తెలియదు. హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుంది' అని థరూర్ సమాధానమిచ్చారు కేరళంలో యూడీఎఫ్ గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యేందుకు పార్టీలో చాలా మంది అర్హులు ఉన్నారని , అయితే ఆ పదవికి ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీజే కురియన్ శనివారం తెలిపారు. అయితే ఆయన ఆ ముగ్గురి పేర్లను వెల్లడించలేదు. ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో హైకమాండ్ తీసుకునే తుది నిర్ణయాన్ని పార్టీలోని ప్రతిఒక్కరూ ఆమోదిస్తారని ఆయన చెప్పారు. అయితే అందరి దృష్టి కెసిఆ వేణుగోపాల్‌పై ఉందని ప్రచారం. కేరళం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూనైటెడ్ డెమొక్రటిక్ ఫ్రెంట్ (యూడీఎఫ్) కూటమి తన సత్తా చాటింది. మొత్తం140 అసెంబ్లీ స్థానాలకు గాను 100కు పైగా నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. దీంతో కేరళం రాజధాని తిరువనంతపురంలోని కేపీసీసీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ కేక్ కట్ చేశారు. సహచర నేతలకు ఆయన మిఠాయిలు పంచి పెట్టారు. కార్యాలయం వెలుపల కార్యకర్తలు, నేతలు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేరళం ప్రదేశ కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పార్టీ శ్రేణులు పోటెత్తాయి. అందుకు సంబంధించిన వీడియోలను పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. దాదాపు దశాబ్దం తర్వాత కేరళంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుండడంతో.. ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ కేవలం 40 స్థానాల్లోనే అధిక్యతను ప్రదర్శిస్తుంది.

## అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

(మొదటిపేజీ తరువాయి)




నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బంగ్లా చొరబాట్లకు పూర్తి అడ్డుకట్ట వేస్తామని, ఎన్‌ఆర్‌సీని కచ్చితంగా అమలవుతుందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోదీ సైతం హిమంత్ బిశ్వ శర్మ ప్రచారానికి దన్నుగా నిలవడంతో అస్సాంలో బీజేపీ తిరుగులేని విజయాన్ని మరోసారి సొంతం చేసుకుంది.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
మంగళవారం
5 మే 2026

# ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి





**శృంగవరపుకోట, మే 4.( ప్రజా ప్రతిభ -ఎం. రమణ )**

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) కొండంత అండగా నిలుస్తోందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం ఎల్.కోట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 20 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ. 11,85,214 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గత 20 నెలల కాలంలో శృంగవరపుకోట నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటివరకు 393 మంది బాధితులకు రూ. 3,20,99,292 ఆర్థిక సాయం అందించడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి మెరుగైన వైద్య భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, ఏఎంసి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ఎల్ మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి వెంకట రమణ మూర్తి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొత్తవలస రాజన్న కాలనీ డంపింగ్ యార్డు తరలించాలి

- కోరుతూ డిప్యూటీ కలెక్టర్ మురళికు పిర్యాదు



**శృంగవరపుకోట,మే 4.( ప్రజా ప్రతిభ- ఎం రమణ)**

డంపింగ్ యార్డ్ కి వేరే స్థలము కేటాయించే వరకు బాధితులు చెత్త డంపింగ్ చేయకుండా అడ్డుకుంటూ చేస్తున్న పోరాటానికి జనసేన మద్దతు ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వారు జిల్లా కలెక్టర్ కూడా రాజన్నకోలనీ వద్ద చేత డంప్ చేయవద్దని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు.ప్రత్యామ్నాయ స్థలము కేటాయించినట్టుగా వ్రాతపూర్వక హామీ అధికారులు ఇచ్చేవరకు పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమములో జనసేన నాయకులు మొగ్గ ప్రశాంత్, ఎవర్ని సంతోష్, బుసల సత్యవతి తదితర బాధితులు పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న వివేకానంద సేవా సమితి సభ్యులు





**ప్రత్తిపాడు/తుని, మే 04 (ప్రజా ప్రతిభ) :**

పట్టణంలో గత కొంతకాలంగా మానసిక స్థితి బాగోక దిక్కు తోచని స్థితిలో రోడ్లపై జుట్టు, గడ్డం పెంచుకుని తిరుగుతూ ఉన్న యువకుడుకి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మహిళల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సభ్యుడు పెండ్యాల రాజు యువకుడికి జుట్టు,గడ్డం శుభ్రం చేయించి, స్నానం చేయించి,నూతన వస్త్రాలను అందజేశారు. వివేకానంద సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు,మెడికల్ షాప్ చిన్న,నాని,వివేకనంద సేవా సమితి సభ్యులు సేనాధిపతి రాజబాబు,జుత్తుల శ్రీను,షారుఖ్,వాతాడ డేవిడ్ రాజు,బుజ్జి బాబు,దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ



**ప్రత్తిపాడు/తుని, మే 04 (ప్రజా ప్రతిభ):**

ఏలేశ్వరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కాకినాడ జిల్లాలో నాలుగో స్థానంలో,మండలంలో మొదటి స్థానం 592 మార్కులు సాధించిన విద్యార్థిని తామరపల్లి సాహిత్య,576 మార్కులు సాధించిన హెచ్.పూర్విక, ద్వితీయ స్థానంలో,572 కే బాల నాగ సాయి తృతీయ స్థానాలశీ సాధించిన విద్యార్థినులను ఎస్ఎంసి చైర్మన్ పసుపులేటి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులను ఘనంగా సన్మానించి,భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీలో ఎంఈఓ 2 వరలక్ష్మి,పాఠశాల హెచ్ఎం రాజశ్రీ, మాజీ కౌన్సిలర్ అలమండ చలమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని,ఇశీతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.విద్యార్థినులు ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ గోవిందమ్మ,ఉపాధ్యాయులు ఎస్ గణపతిరావు,ఎం ఇందిరాదేవి, లింగేశ్వరి,పెంటారావు,రెడ్డి శ్రీను,శేషు,విజయ్ కుమారి,జ్యోతి,టిడిపి నాయకులు బూర్లు సత్తిబాబు,కడింశెట్టి వాసు, విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి
- విశ్వనాథపురం గ్రామానికి చెందిన
155 మంది రైతులకు పాసుపుస్తకాల పంపిణీ





**శృంగవరపుకోట మే 4.(ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**

రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించడమే కాకుండా, భూ రికార్డుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. సోమవారం ఎస్.కోట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, ముసిడిపల్లి పంచాయతీ పరిధిలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన 155 మంది రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా పాసుపుస్తకాల కోసం నిరీక్షిస్తున్న రైతులకు నేడు పారదర్శకమైన ప్రక్రియ ద్వారా వారి పత్రాలను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వానికి అసలైన సంతృప్తి అని ఆమె వ్యాఖ్యానించారు.ప్రభుత్వం చేపడుతున్న భూ సంస్కరణలు, పారదర్శక పాలన వల్ల రైతులకు తమ ఆస్తులపై భరోసా కలుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. పాసుపుస్తకాలు అందుకున్న రైతులు తమ చిరకాల వాంఛ నెరవేరినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ ఒబ్బిన సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జీ రెడ్డి వెంకన్న, ఎంపిటిసి రాయవరపు చంద్ర శేఖర్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ నానిగిరి రమనాజీ, జె ఏ చానెల్ వైస్ చైర్మన్ లగుడు ఎర్రినాయుడు, ఇందుకూరి సత్తిబాబు రాజు, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయోత్సవ ర్యాలీ

- జీలుగుమిల్లి, దర్భగూడెంలో విజయోత్సవ ర్యాలీ
- ఎన్నికల విజయంపై సంబరాలు నిర్వహించిన పార్టీ శ్రేణులు
- ప్రజల విశ్వాసంతోనే విజయం సాధ్యమైందన్న నాయకులు





**జీలుగుమిల్లి, మే 04 (ప్రజా ప్రతిభ) :**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంతో పాటు దర్భగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని పురస్కరించుకొని కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలతో మండల కేంద్రాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో దేశ అభివృద్ధి, ధర్మ పరిరక్షణ కోసం ప్రజలు భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపి విజయాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న నాయకత్వంపై నమ్మకంతోనే ఈ ఫలితాలు వచ్చాయని తెలిపారు.దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజల విశ్వాసమే పార్టీ బలమని నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రాల్లో పార్టీ విజయపతాకం ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్, మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, పులగం సుబ్బారెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, వీరంకి బాలు, సోమిరెడ్డి, రేపాక గోపాలం, దారా మధు, జనసేన నాయకుడు బండారు అనిల్, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలకు ఘన సన్మానం

- పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచులకు ఘన సత్కారం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర ప్రశంసనీయం







**పోలవరం ప్రతినిధి, మే 04 (ప్రజా ప్రతిభ) :**

పోలవరం మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు తమ పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లెళ్లగూడెం గ్రామపంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లెళ్లగూడెంలో జరిగిన ఈ కార్యక్రమానికి పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థుల సమక్షంలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి సర్పంచ్ అభినందనీయులని పేర్కొన్నారు. తమ పదవీకాలంలో గ్రామ సమస్యలను గుర్తించి, ప్రజలతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లిన సర్పంచుల సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని అన్నారు. గ్రామపంచాయతీలు గ్రామీణాభివృద్ధికి పునాది రాళ్లవంటివని, ప్రజలకు అత్యంత చేరువలో ఉండే స్థానిక పాలనా వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రజాప్రతినిధుల నిబద్ధత ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి సన్మాన కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల్లో మరింత సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు బుగ్గ మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ మీడియం సింగరాజు, ఉప సర్పంచ్ కోరసిక శ్రీనివాస్, మైగాపుల దుర్గాప్రసాద్, పొడుం శ్యామ్ కుమార్, అక్కబత్తుల రాజు, సోబ్బన మోహన్, సుంకర రామ్ కుమార్, మాధవ సాయి, అప్పు, పోలవరం మండలంలోని 12 పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధరణి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**గోకవరం మే 04( ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్యనారాయణ కోరుకొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన ధరణి ఫంక్షన్ హాలును ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబర్, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు .ఎమ్మెల్యేకు గాజింగం సత్యనారాయణ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలందరికీ అతి తక్కువ ఖర్చుతో వివాహది, పుట్టినరోజులు శుభకార్యములతో పాటు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని సొసైటీ చైర్మన్ సత్తిబాబు తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. ప్రజలకు తక్కువ ధరలకే ఫంక్షన్ హాల్ ను సత్తిబాబు అందుబాటులో తీసుకువచ్చారని ఇది మంచి శుభ పరిణామమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి సీనియర్ నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల కన్వీనర్ జీని మణిబాబు గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, దాసరి తమన్న దొర మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్ , పోసిన ప్రసాద్, మండిగ గంగాధర్, బదిరెడ్డి బాబి బద్దిరెడ్డి రవి. మలిరెడ్డి సిరి. పురం శెట్టి శివాజీ. సాలాపు నలమహారాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నెత్తిన బిజెపి గ్యాస్ బండ..

# విశాఖలో గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు**

**అరకులోయ, మే 4 ( ప్రజా ప్రతిభ ):**

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విశాఖపట్నంలో ప్రత్యేకంగా గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు డిమాండ్ చేశారు. గిరిజన రైతుల చెమట చిందించిన శ్రమను దళారీ వ్యవస్థ నిర్మొహమాటంగా దోచుకుంటోందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద క్యాబేజీ కిలో రూ.3--5కి కొనుగోలు చేసి, అదే మార్కెట్లో రూ.30--50కి అమ్మడం, చింతపండు రూ.50లోపు తీసుకుని రూ.180--200కి విక్రయించడం మధ్యవర్తుల దోపిడీకి స్పష్టమైన ఉదాహరణలని మండిపడ్డారు. గిరిజనులు పండించే అటవీ దినుసులు, కూరగాయలు, వాణిజ్య పంటలు పసుపు, అల్లం, మిరియాలు, కాఫీ, చింతపండు, జీడిపిక్కలు, ఫైనాపిల్ వంటి విలువైన ఉత్పత్తులు మాల్స్, సూపర్ మార్కెట్లకు చేరే వరకు మధ్యవర్తులు భారీ లాభాలు పొందుతుండగా, అసలు రైతుకు మాత్రం గిట్టుబాటు ధర దక్కకపోవడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గిరిజన రైతులు పండించిన పంటలను రోడ్లపై పారబోసే దుస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. వారపు సంతల్లో కూడా సరైన ధరలు లేక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని అన్నారు. అరకులోయ పరిధిలోని డుంబ్రిగుడ మండలంలోని సొవ్వ, దేముడువలస, మాలివలస, పనసవలస, గుంటసీమతో పాటు ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు, గత్తురముండ తదితర గ్రామాల్లో గిరిజన రైతులు అధికంగా కూరగాయలు పండిస్తున్నప్పటికీ, వారపు సంతలతో పాటు విశాఖ మార్కెట్లలో కూడా వారికి తగిన ధర దక్కడం లేదని తెలిపారు.



**ప్రధాన డిమాండ్లు :**

– విశాఖపట్నంలో ప్రత్యేకంగా గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలి– గిరిజన పంటలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలి– దళారుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి– గిరిజన ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు, రవాణా సదుపాయాలు కల్పించాలి– నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై అందించాలి – మార్కెట్ ధరలపై గిరిజనులకు అవగాహన కల్పించాలిగిరిజన రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కితేనే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, లేకపోతే ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు గారు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన రైతాంగానికి రక్షణ కల్పించి, వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

## తక్షణం ఉపసంహరించాలి

**- సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్**




**అరకు లోయ, మే 4 ( ప్రజా ప్రతిభ):**

వాణిజ్య సిలిండర్ ధరను రూ. 993 కు పెంచి వినియోగదారుల బిజెపి పాణిజ్య గ్యాస్ బండ వేసిందని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న విమర్శించారు. ఆదివారం సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 19 కిలోల సిలిండర్ రూ. 2321 ఉండేదని ఏకంగా రూ. 993 పెంచడంతో రూ. 3315కు పెరిగిందన్నారు. ఒకేసారి సిలిండర్ పై ఇంత ధర పెంపు బిజెపి పాలనలోనే జరిగిందన్నారు. ఇది పరోక్షంగా ప్రజలపైనే భారం పడుతుందన్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ఉపయోగించి హోటల్లు, రెస్టారెంట్లు, టీ దుకాణాల, తినుబండారాలు తయారు చేస్తారని, గ్యాస్ ధర పెశీచడంతో వాటి రేట్లు అమాంతం పెంచేసి అవకాశం ఉందన్నారు. పార్వతీపురం జిల్లాలో మామూలు హోటల్లో అధికంగా ఉంటాయని ఎక్కువమంది గ్యాస్ ను ఉపయోగిస్తారని, వారు తయారు చేసే ఉత్పత్తులపై ధర పెంచుతారు అన్నారు. ఈ ధర రూ. 10 ఉందని అమాంతము 15కి పెరిగే అవకాశం ఉందన్నారు. టిఫిన్లు ధరలు రూ. 50 నుంచి 60 ఉన్నాయని రూ. 80 కి పెంచే అవకాశం ఉందన్నారు. తన ప్రాంతాలకు ప్రయాణాలు చేసేవారు ఆసుపత్రులకు వెళ్లేవారు అనివార్యంగా హోటల్ లో,రెస్టారెంట్ లోనే భోజనం, టిఫిన్ చేయాల్సి వస్తుందని, వారందరిపై భారం పడుతుందన్నారు. బిజెపి చెప్పే మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. పెంచటం లేదంటూనే ధరలు పెంచుతూ సామాన్యులను నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే డీజిల్ పెట్రోల్ సరఫరా లో కేంద్ర విఫలమైందని వాడి ధరలు కూడా పెంచే ఆలోచనలో ఉందన్నారు. వంటగ్యాస్ సిలిండర్ ధర పెంపు కూడా ఎంతో దూరంలో లేదన్నారు. ధరలు పెంచమంటూనే పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను సమీకరించి ప్రతిఘటించి తీరుతామన్నారు. పెంచిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తక్షణం రూ. 2215 కు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఎస్వీ అన్నప్రసాదం

# ట్రస్ట్‌కు అజ్ఞాత భక్తుడు రూ. కోటి విరాళం

**తిరుపతి :**

హైదరాబాద్‌కు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు (ూఅశీఅఎశీబం ణవజశీవవ ) తిరుమల ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.1 కోటి విరాళం ( ూఅవ జతీశీతీవ ణశీఅఙఱశీఅం ) అందజేశారు. ఈ మేరకు టీటీడీ పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో విరాళం డిమాండ్ డ్రాఫ్టును సోమవారం టీటీడీ ఈవో ఎం. రవిచంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా అజ్ఞాత భక్తుడి దాతృత్వాన్ని ఈవో అభినందిస్తూ, అన్నప్రసాద సేవకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తిరుమల ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు అజ్ఞాత భక్తుడు రూ. కోటి విరాళం



# పెదబయలు సంతలో మహిళలు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అరుకు ఎంపీ..

**- డా. తనూజ వినయ్ గారు..**






**పెదబయలు, న్యూస్ : అరకులోయ, మే 4(ప్రజాప్రతిభ ):**

అల్లూరి జిల్లా పెదబయలు వారపు సంతలో దారుణం అతివేగంతో ఈదురుగాలి రావడంతో కూలిన భారీ వృక్షం ఇద్దరూ మహిళలను బలిగొన్న చెట్టు భయభ్రాంతులకు గురైన ప్రజలు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అరుకు ఎంపీ, పలువురికి గాయాలు క్షతగాత్రులకు పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించాలని పోలీసు మరియు మెడికల్ యంత్రంగానికి ఆదేశించి పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొవాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వర్గాలకు చారవాణి ద్వారా తెలిపిన మన అరుకు ఎంపీ. డా. తనూజ వినయ్. ప్రజలకు గమనిక ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఈదురుగాలులకు ప్రజలు గ్రామాలకు బయట పొదల్లో ఉండరాదని వాగులు దాటరాదని అరుకు ఎంపీ డా. తనూజ వినయ్ అన్నారు.

# గన్నెల జంక్షన్ నుండి గన్నెల వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**- గిరిజన ప్రాంతంలో ఫేషియల్ అటెండెన్స్ తక్షణమేరద్దు రద్దు చేయాలి**

**- పాచి పెంట చిన్నస్వామి పిసిసి డెలిగేట్ మెంబర్ డిమాండ్**





**అరకులోయ, మే 4(ప్రజాప్రతిభ ):**

అరకు వేలి మండలంలోని గన్నెల జంక్షన్ నుండి గన్నెల వరకు రహదారి దుస్థితిపై మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) మరియు పీజీఆర్ఎస్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిసిసి డెలిగేట్ మెంబర్ పాచి పెంట చిన్నస్వామి మాట్లాడుతూ, సుమారు 8 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నదని తెలిపారు. ఈ మార్గం ద్వారా సుమారు 6 పంచాయతీల ప్రజలు రోజువారీ రాకపోకలు సాగిస్తుండగా, ప్రస్తుతం రోడ్డు గోతులమయంగా మారి ప్రమాదకరంగా మారిందన్నారు. ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది.

**ఈ రహదారి ప్రాముఖ్యత:**

- సుంకరమెట్ట సంతకు గిరిజనుల రాకపోకలకు ప్రధాన మార్గం- గన్నెల ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రయాణానికి కీలకం- ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోగులకు అత్యవసరం సిమిలిగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రజలకు ముఖ్యమైన మార్గంప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ కూడా చేరలేని దుస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, గిరిజన ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ లేకపోవడం వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం కార్మికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

గన్నెల జంక్షన్ నుండి గన్నెల వరకు తక్షణమే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలి ప్రమాదకర గోతులను వెంటనే పూడ్చాలి గిరిజన ప్రాంతాల్లో ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలి ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలో కొనసాగించాలి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలగంజి సోమేశ్వరరావు ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పాచి పెంట చిన్నస్వామి పీసీసీ డెలిగేట్ మెంబర్ గొల్లూరి మంగు రిటైర్డ్ తాసిల్దార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులను

# నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

**- సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశాలు**

**- జిల్లా కలెక్టర్ నిశాంతి**





**ఏ ఎస్ ఆర్ జిల్లా బ్యూరో( పాడేరు )మే : 4 ప్రజా ప్రతిభ**

జిల్లాలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజ్ హాస్టల్స్, ఆఫీస్ భవనాలు, కాలేజ్ భవనాలు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్స్ లను ఆదేశించారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనుల పురోగతిపై ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, జి జి హెచ్ సూపర్ ఇంటెండెంట్, ఏపీ ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఈఈ,డి ఈ, కాంట్రాక్టర్స్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.జిల్లా లో నిర్మితమవుతున్న ?మెడికల్ కాలేజీ భవనాలు నిర్దేశించిన గడువులోగా మెడికల్ కాలేజీకి సంబంధించిన అన్ని ప్రధాన భవనాల పనులు ‘సంబంధించి పూర్తి చేయాల్సిందేనని ?కలెక్టర్ ఆదేశించారు.? నిర్మాణ పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదని, గడువులోగా పనులు పూర్తి చేయడంలో విఫలం లేకుండా చూడాలని, పూర్తయిన భవనాల్లో అవసరమైన ఫర్నిచర్ పరికరాలు సప్లై చేసే అమర్చుకోవాలని కాలేజ్ కు సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిజిహెచ్ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాసరావు, ఏపీఎంఐడిసి ఎస్ ఈ విజయభాస్కర్, డి ఈ వర్మ, ఏపీ ఎస్ఎంఐడిసి ఈ ఈ డి.అచ్యుత్ నాయుడు, ఎన్సిసి మధుబాబు, జీడీఎం బెనర్జీ, డిపిఎమ్మెస్ ప్రతాప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు**

**ఆలూరి జిల్లా/ దుంబ్రిగూడ, మే 4(ప్రజా ప్రతిభ)**

అరకులోయ (అల్లూరి జిల్లా): ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విశాఖపట్నంలో ప్రత్యేకంగా గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు డిమాండ్ చేశారు.గిరిజన రైతుల చెమట చిందించిన శ్రమను దళారీ వ్యవస్థ నిర్మొహమాటంగా దోచుకుంటోందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద క్యాబేజీ కిలో రూ.3--5కి కొనుగోలు చేసి, అదే మార్కెట్లో రూ.30--50కి అమ్మడం, చింతపండు రూ.50లోపు తీసుకుని రూ.180--200కి విక్రయించడం మధ్యవర్తుల దోపిడీకి స్పష్టమైన ఉదాహరణలని మండిపడ్డారు. గిరిజనులు పండించే అటవీ దినుసులు, కూరగాయలు, వాణిజ్య పంటలు పసుపు, అల్లం, మిరియాలు, కాఫీ, చింతపండు, జీడిపిక్కలు, ఫైనాపిల్ వంటి విలువైన ఉత్పత్తులు మాల్స్, సూపర్ మార్కెట్లకు చేరే వరకు మధ్యవర్తులు భారీ లాభాలు పొందుతుండగా, అసలు రైతుకు మాత్రం గిట్టుబాటు ధర దక్కకపోవడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గిరిజన రైతులు పండించిన పంటలను రోడ్లపై పారబోసే దుస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. వారపు సంతల్లో కూడా సరైన ధరలు లేక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని అన్నారు. అరకులోయ పరిధిలోని దుంబ్రిగుడ మండలంలోని సొవ్వ, దేముడువలస, మాలివలస, పనసవలస, గుంటసీమతో పాటు ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు, గత్తురముండ తదితర గ్రామాల్లో గిరిజన రైతులు అధికంగా కూరగాయలు పండిస్తున్నప్పటికీ, వారపు సంతలతో పాటు విశాఖ మార్కెట్లలో కూడా వారికి తగిన ధర దక్కడం లేదని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు :**

విశాఖపట్నంలో ప్రత్యేకంగా గిరిజన రైతు బజారు ఏర్పాటు చేయాలిగిరిజన పంటలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలిదళారుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి గిరిజన ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు, రవాణా సదుపాయాలు కల్పించాలినాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై అందించాలిమార్కెట్ ధరలపై గిరిజనులకు అవగాహన కల్పించాలిగిరిజన రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కితేనే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, లేకపోతే ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన రైతాంగానికి రక్షణ కల్పించి, వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.



# క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



**నాతవరం, నర్సీపట్నం రూరల్ మే,04,(ప్రజా ప్రతిభ)**

నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమంలో భాగంగా, క్రీడాకారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంను నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర చేతుల మీదుగా క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. ప్రభుత్వం, స్థానిక నాయకత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వెలగా వెంకటకృష్ణారావు మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే సరైన ఆహారం, క్రమశిక్షణ, శిక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, శిక్షణ పూర్తయ్యే వరకు నిరంతరంగా పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, నర్సీపట్నం లీగల్ సెల్ సభ్యురాలు అలివేలు మంగ, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలను ఐడి కార్డులు పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

**- చోడవరం నియోజకవర్గం పరిశీలకులు గండి రవికుమార్..**



**రావికమతం, మే 4, ప్రజా ప్రతిభ**

ఆంధ్రప్రదేశ్ మాజీ ఐటిశాఖ మంత్రి మరియు పశ్చిమగోదావరి జిల్లా వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు చోడవరం నియోజకవర్గం పరిశీలకులు గండి రవికుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ కమిటీల ఐడి కార్డ్ పరిశీలన రావికమతం మండలంలో చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గండి రవికుమార్ మాట్లాడుతూ.. ఈ ఐడి కార్డ్ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మి నాయుడు.మండల పార్టీ ప్రెసిడెంట్ జగన్నాధ రావు.రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి మరిశా శ్రావణ్. మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# 'ఫేస్ యాప్' కోసం మూడు కి.మీ పాదయాత్ర !

## చేతులు జోడిస్తూ ఆదివాసీల వినూత్న నిరసన





అయితే సెల్ టవర్ ఏర్పాటు చేయండి లేదంటే కూలీలకు ఫేస్ రికగ్నైజేషన్ లేకుండా చూడాలంటూ చేతులెత్తి నమస్కరిస్తూ విజ్ఞప్తి చేశారు.

**అరకులోయ, మే 4 (ప్రజాప్రతిభ ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ బొంగుజ కొండ శిఖర గ్రామానికి 'ఫేస్ యాప్' లేక గిరిజనులు నరకం చూస్తున్నారు. ఇక్కడ 120 జాబ్ కార్డులతో కోందు దొర తెగకు చెందిన 450మంది నివసిస్తున్నారు. ఇక్కడ వీబీజీ రాంజీ పథకం (ఉపాధి హామీ పథకం) అమలు కావాలంటే గిరిజనుల వివరాలు ఫేస్ యాప్‌లో నమోదై ఉండాలి. బొంగిజ గ్రామంలో 450మంది కూలీల కోసం పుట్టు గంగవరం వద్ద జియో టవర్‌ను ఏర్పాటు చేశారు. ఆ టవర్ వద్దకు వెళ్లి కూలీలు ఫేస్ రికగ్నైజేషన్ చేయించుకుంటేనే వారికి మస్తరు పడుతుంది. ఉపాధి హామీ పని కేవలం ఐదు గంటలే అయితే వీరు మాత్రం ఫేస్ యాప్ కోసం గంగవరం ప్రాంతానికి రెండుసార్లు వచ్చి వెళ్ళాలి. అంటే రోజుకు కనీసం 12కి.మీ మేర నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. కూలి పని కంటే ఫేస్ యాప్ కోసం తిరిగేసరికి నాలుగైదు గంటల సమయం పడుతోందని, తమ కష్టాలు తీరాలంటే జియో టవర్ ఏర్పాటు చేయాల్సిందేనని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో వారంతా విసుగెత్తిపోయి బొంగిజ గ్రామం నుంచి పి.గంగవరం వరకు పాదయాత్ర చేస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని,

**సిగ్నళ్లేవి సార్**

తమది కొండ శిఖర గ్రామమని, తమకు సిగ్నళ్లేవీ అందడం లేదని గిరిజనులు వాపోతున్నారు. విజయనగరం జిల్లా బొద్దాం, చోడవరం, ఎ.కోడూరు తదితర ప్రాంతాల్లో ఎయిర్‌టెల్, వోడా ఫోన్, బీఎస్ఎన్ఎల్ సంస్థలకు చెందిన టవర్ల ద్వారా సిగ్నళ్లు వస్తుండేవని గుర్తు చేశారు. అయితే పి.గంగవరం ప్రాంతానికి మాత్రం ఎలాంటి సిగ్నళ్లూ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు తీసుకోవాలన్నా సుదూరాలు నడుచుకుంటూ వెళ్లి సిగ్నల్ వచ్చాక అక్కడ పెన్షన్ తీసుకు వెళ్లాల్సిందేనని పేర్కొన్నారు. తక్షణమే సెల్ టవర్ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 8మంది ఉపాధి హామీ కూలీలతో పాటు సీదరి డేవిడ్, పుట్టబోయిన బాబూరావు, పుట్టబోయిన గంగన్న, శిల్పారాం, స్వామి తదితరులు పాల్గొన్నారు. బొంగిజలో పాఠశాల, అంగన్ వాడీ సెంటర్, జీసీ డిపో ఉన్నాయని అవన్నీ సక్రమంగా పని చేయాలంటే సిగ్నళ్లూ ఉండాలని పేర్కొన్నారు. డిజిటల్ వ్యవస్థ వచ్చిన తర్వాత సెల్ టవర్ లేకపోతే ఎలా అని గుర్తు చేశారు. తక్షణమే టవర్ ఏర్పాటు చేయకపోతే ఉపాధి హామీ కూలీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా పాదయాత్ర నిర్వహిస్తామని వారంతా హెచ్చరించారు.

# ఆదివాసులను మోసం చేస్తున్న గిరిజన మంత్రి

- వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ నియామక చట్టం చేయాలి
- అల్లూరు జిల్లాను జోన్-1 లో చేర్చాలి
- హైడ్రోపవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలి
- ఆదివాసి గిరిజన సంఘం



**అరకులోయ, మే 4 ( ప్రజా ప్రతిభ):**

మోదకొండమ్మ ప్రాంగణంలో గిరిజన మంత్రి ఉద్యోగ ప్రజా సంఘాలతో సమావేశమై జీవో నెంబర్ 3 జోనల్ వ్యవస్థ హైడ్రో పవర్ పై మాట్లాడుతూ జీవో నెంబర్ 3 పై మాట్లాడుతూ ప్రయత్నం చేస్తున్నానని చెప్పడం ఆదివాసులకు మోసం చేయడమేనని రెండు సంవత్సరాల నుంచి ఇదే మాట చెబుతున్నారని 100% రిజర్వేషన్ లేక ఆదివాసులు అన్ని రంగాల్లో తీవ్రమైన నష్టం జరుగుతుంటే న్యాయం చేస్తామని ఉత్తి మాటలకు పరిమితం కావడం మసిపూసి మారేడు కాయ చేయడమేనని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ధర్మన్న పడాల్ పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 100% ఉద్యోగ రిజర్వేషన్ నియామక చట్టం చేయాలని ఆదివాసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు 100% రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని జోనల్ వ్యవస్థల సమస్యపై అశాస్త్రీయంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను జూన్ 2 లో చేర్చడం ఆదివాసులకు అన్యాయమని పోలవరం జిల్లా ప్రకటించినప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడే ఏజెన్సీ పరిధిని జోన్1 లోనే కొనసాగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడే ఏజెన్సీ ని జోన్ వన్ లో కొనసాగించాలని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఆదివాసులు వద్దంటే ఆపేస్తామని కావాలంటే ప్రాజెక్ట్ నిర్మిస్తామని ఆదివాసులకి మోసం చేయడమేనని చిత్తశుద్ధి ఉంటే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సంబంధించిన అక్రమ ఒప్పందం జీవో నెంబర్ 2-13 -51. రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది.

## శ్రీకృష్ణ మందిరానికి

# సామగ్రి వితరణ

### - ఇన్వర్టర్, మైక్సెట్, డమరుకం అందజేసిన దాతలు



**మాడుగుల, మే 4 ప్రజా ప్రతిభ:**

మాడుగుల నూకాలమ్మ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ మందిరానికి మాడుగుల అంబేద్కర్ కాలనీకి చెందిన మరువాడ వెంకటరమణ కొండమ్మ దంపతుల కుమారుడు మరువాడ వాయుదు రూ. 20వేల విలువగల మైక్సెట్ వితరణగా అందించారు. అలాగే వీపురుపల్లి గ్రామానికి చెందిన వియ్యపు వానివాబు, మువ్వల దేముళ్లు (మాడుగుల) వీరిద్దరూ కలిసి రూ.20వేలు విలువ గల ఇన్వెర్టర్ ను విరాళంగా అందించారు. కొర్ని గంగరాజు, కొండమ్మ జ్ఞాపకార్థం కుమారుదు కొర్ని శ్రీమ రూ.15వేలు విలువగల డమరుకం విరాళంగా అలయ కమిటీ సభ్యులకు అందించాము. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోరా ఈశ్వరరావు. పాతరవల్లి వెంకటరమణ. పాతర వల్లి రాంబాబు (ఎల్బసి) మిసక గంగరాజు(ఎల్బసి), పాతర పల్లి అప్పారావు. కొర్నాన జగన్మోహనరావు, తోగా కుమార స్వామి. మువ్వల పైడి నాయుడు. కోన రామకృష్ణ, మినక నర్సింగరావు, నంబారు మణికంఠ, వియ్యపు సింహాద్రి, మరువాద ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం

## జిల్లా అధ్యక్షుడిగా శ్రీనాధు స్వరూప్



**మాడుగుల,మే 4 ప్రజా ప్రతిభ:**

ఆర్యవైశ్య యువజన సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనాధు స్వరూప్ నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభగౌరవ చైర్మన్ టీజీ.వెంకటేష్ ఆధ్వర్యంలో అంధ్రప్రదేశ్ అర్యవైశ్య మహాసభఅధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య సమక్షంలో విజయవాడలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ టీజీ.వెంకటేష్ ఈ పేర్లను ఖరారు చేసి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, పెసుగొండ సుబ్బరాయుడు, కాళ్ళకూరి నాగబాబు, మాటూరి రంగనాథ్. సూచనలతో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం 2026-28 రెండేళ్లకు ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనాధు స్వరూపన్ను నియమించారు, శ్రీనాధు స్వరూప్ నియామకంపై ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేసి, ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కండె నాగరాజు పాల్గొన్నారు.

## చెరపల్లి లో "హలో" హలో"

# పనిచేయని మొబైల్ సేవలు



**గూడెం కొత్తవీధి మే 4 ప్రజా ప్రతిభ**

గూడెం కొత్త వీధి మండలంలోని వంచుల చెరపల్లిలో మొబైల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. స్థానికంగా బిఎస్ఎన్ఎల్ టవర్ ద్వారా మొబైల్ సేవలు అందిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పరిసర నాలుగు గ్రామాల వినియోగదారులకు ఆధారంగా ఉంది. అయితే ఈ సేవలు తరచూ పని చేయకపోవడంతో స్థానిక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా గత మూడు రోజులుగా సంకేతాలు అందడం లేదని స్థానికులు చెబుతున్నారు. బిఎస్ఎన్ఎల్ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి ఆటంకం లేకుండా సెల్ టవర్ సేవలు అందించాలని కోరారు.

# ప్రజా గొంతుకే మీడియా

### హుకుంపేట జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో

### ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర





**హుకుంపేట న్యూస్ : అరకులోయ, మే 4 ( ప్రజా ప్రతిభ ):**

మీడియా అంటే ప్రజా గొంతుకని ప్రజల ఆశయాలను ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేసే ఒక గొప్ప వేదికని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డా. సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో జిల్లా ప్రెస్ క్లబ్ ను పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి తో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు దశ దిశ నిర్దేశించేవి మీడియానేనని తెలిపారు. దేశ, సమాజ ప్రగతిలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నాడు స్వతంత్ర భారతానికి ముందు స్వతంత్రం సాధించిన తర్వాత కూడా నేటి వరకు మీడియా పాత్ర లేని సమాజాన్ని ఊహించుకోలేమన్నారు. ప్రతి అంశం పైన నిర్దిష్టమైన భావాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ ఒక మీడియాకు మాత్రమే ఉంటుందన్నారు. అందుకే మీడియాలో పనిచేసే వారికి సమాజంలో అద్భుత గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో అస్పృశ్యతలను పారదోలే శక్తి ఒక మీడియాకే ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో తనను భాగస్వామ్యం చేసిన మీడియా మిత్రులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## జన గణనకు వచ్చే సర్వే అధికారులకు సహకరించండి



**గూడెంకొత్తవీధి మే 4 ప్రజా ప్రతిభ**

జనగణనకు వచ్చే అధికారులు అడిగే 33 ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాలని తహశీల్దార్ అన్నాజీరావు సూచించారు. జికేవీధి మండలం రింతాడలో ప్రారంభమైన జనగణన సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగణనతో పాటు గృహ గణన కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ గణన కు సంబంధించి సిబ్బందికి ఇప్పటికే అవసరమైన శిక్షణ అందించామని తెలిపారు. వారు గ్రామాల్లోకి వచ్చి గణన చేయనున్నారని పేర్కొన్నారు. ఈనెల 30 వరకు గ్రామాల్లో జన గణన గృహ గణన సర్వే జరుగుతుందన్నారు. స్థానికులు గణనకు వచ్చే అధికారులకు సహకరించాలని కోరారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు సత్యనారాయణ, గణకులు శాంతి, నవీన్ పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
మంగళవారం
5 మే 2026

# విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**- మాజీ సర్పంచ్ కొర్ని జోగినాయుడు..**



**బుచ్చయ్యపేట, మే 4, ప్రజా ప్రతిభ.**

నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని మాజీ సర్పంచ్ కొర్ని జోగినాయుడు అన్నారు. ఆదివారం స్థానిక క్రీడా మైదానంలో యువ క్రీడాకారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు ప్రోత్సాహకంగా సుమారు రూ. 3,000 విలువ చేసే క్రికెట్ బ్యాటు, 5బాల్స్ ను స్వచ్ఛందంగా అందజేశారు. క్రమశిక్షణకు మారుపేరు క్రీడలు: క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రమశిక్షణకు తోడ్పడతాయని జోగినాయుడు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన సహకారం అందిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో మెళకువలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో తన వంతుగా ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ?"విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, మైదానంలోనూ తమ సత్తా చాటాలి. క్రీడా స్ఫూర్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి నేర్పుతోందని మాజీ సర్పంచ్ కొర్ని జోగినాయుడు అన్నారు.

## 5న మోదకొండమ్మ కొలువు ఏర్పాటు



**మాడుగుల మే 4 ప్రజా ప్రతిభ:**

మోదకొండమ్మ అమ్మవారికి శతకం పట్టు వద్ద ఈ నెల 5న మంగళవారం ఉదయం కొలువు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ చైర్మన్ అప్పలరాజు తెలిపారు. మాడుగుల మోదకొండమ్మ జాతర సందర్భంగా సోమవారం ఉదయం మోదకొండమ్మ ఆలయం వద్ద ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడినాయుడు ఆధ్వర్యంలో విలేకరులతో ఆలయ చైర్మన్ అప్పలరాజు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 6:30 గంటలకు అమ్మవారి ఘటాలు పాదాలు భారీ ఊరేగింపుతో అమ్మవారి ఆలయం నుండి బయలుదేరి ఉదయం 7.30 గంటలకు అమ్మవారి శతకం పట్టు వద్ద కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ వచ్చి అమ్మవారిని దర్శించుకుని పాదాల ఊరేగింపులో పాల్గొని జయప్రదం చేయాలని చైర్మన్ అప్పలరాజు కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పుట్టా బలరాం. జొన్నపిల్లి రమేష్. యడ్ల నరసింహమూర్తి. బండారు సన్యాసినాయుడు. గండి మణికంఠ. పాలకుర్తి క్రాంతి. పొలిమేర నాయుడు. మామిడి సత్తిబాబు. పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కేపీ అగ్రహారం, కొండపాలెం క్రీడాకారులు , క్రీడాభిమానులు పాల్గొన్నారు. తమకు అండగా నిలిచిన మాజీ సర్పంచ్ జోగినాయుడు కి క్రీడాకారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి: సిఐటియు




**గొలుగొండ, ఏప్రిల్ 4 (ప్రజా ప్రతిభ)**

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో గొలుగొండ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలో పెంచబోమని ప్రకటనలు చేశారు. కానీ మధ్య తరగతి పేద ప్రజలపై ప్రజలకు అవసరమైన వస్తువులపై ధరలు పెంచుకుంటూ పోతున్నారని అన్నారు ఆ దానికి అంబానీకి చమరు కట్టబెడుతున్నారని అన్నారు ఇలా ధరలు పెంచుకుంటూ పోతే సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదం వ్యక్తం చేశారు పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు

## నేడు పాయకరావుపేటలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన

**- అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వరకు బైక్ ర్యాలీ.. రేవుపోలవరంలో అమ్మవారి దర్శనం.. అధికారులతో సమీక్ష కన్వీనర్ వెంకటేష్, వెల్లడి**




**నక్కపల్లి, మే 4, (ప్రజా ప్రతిభ) :**

రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. ఈ మేరకు పర్యటన వివరాలను నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఉదయం 8:00 గంటలకు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అడ్డరోడ్డు నుండి నక్కపల్లి వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో మంత్రి అనిత పాల్గొంటారని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తే ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు రేవుపోలవరం గ్రామంలో జరుగుతున్న శ్రీ బంగారమ్మ తల్లి పండుగ సందర్భంగా మంత్రి అమ్మవారిని దర్శించుకుంటారు. ఉదయం 11:00 గంటలకు నక్కపల్లిలోని మంత్రి నివాసం వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సమావేశం అనంతరం మంత్రి నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు వెంకటేష్ పేర్కొన్నారు.
కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మంత్రి పర్యటనను, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి అనిత నివాసంలో డ్వాక్రా వీవోఏలకు 5జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

- కాలానుగుణంగా టెక్నాలజీని వినియోగించుకోవాలి
- టీడీపీ కన్వీనర్ "వెంకటేష్"
- మహిళల ఆర్థిక సాధికారతే ఎన్డీఏ లక్ష్యం
- నేతల వెల్లడి అనిత నేతృత్వంలో పాయకరావుపేటకు విశాఖ తరహా అభివృద్ధి





**నక్కపల్లి, మే 4, (ప్రజా ప్రతిభ) :**

మండలంలో మంత్రి అనిత నివాసం వద్ద సోమవారం డ్వాక్రా సంఘాల వీవోఏలకు 5జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల వీవోఏలకు కూటమి ముఖ్య నేతలు, అధికారులు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు స్మార్ట్‌ఫోన్ల వినియోగంపై వీవోఏలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ... కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో సేవలందిస్తున్న వీవోఏల పనితీరును మెరుగుపరిచి ప్రజలకు విస్తృత సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, డ్వాక్రా సంఘాల బలోపేతానికి రుణాలు అందించి వ్యాపారాలు ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి అనిత నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం విశాఖ తరహాలో అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. మహిళల కోసం బొమ్మల పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జనసేన సీనియర్ నాయకుడు, తోట నగేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థతో వీవోఏలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వీవోఏలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, స్మార్ట్‌ఫోన్లను సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుతో నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయని, పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం-ప్రజల మధ్య వీవోఏలు వారధులుగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, మాజీ ఎంపీపీ వినోద్ రాజు, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు కమలంకంటి అబద్ధం, కోటవుట్ల మండల అధ్యక్షుడు లింగన్న నాయుడు, నక్కపల్లి మండల అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, పాయకరావుపేట మండల అధ్యక్షుడు పద్దు, టౌన్ అధ్యక్షుడు వరహాలు, నక్కపల్లి పిఏసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, చిక్కాల శ్రీను, మహిళా అధ్యక్షురాలు మునీషా, జనసేన నక్కపల్లి మండల అధ్యక్షుడు, వెలగా సుధాకర్, పాయకరావుపేట మండల అధ్యక్షుడు యగదాసు నానాజీ, మాజీ మండల అధ్యక్షుడు వెంకటరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు వైబోయిన రమణ, కంకిపాటి వెంకటేశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు కొవిరి బంగారి, బాబ్జి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోరింట్ల ఆశ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాల భూమి రాజీ తహసీల్దార్‌కి వినతి పత్రం



**నాతవరం, మే,04,(ప్రజా ప్రతిభ)**

నాతవరం గ్రామ శివారు చిన్న జగ్గంపేటలో గల అంకంరెడ్డి నూకరాజు ఎలియాస్ జమీలు చెందిన 21 ఎకరాల భూమి గత 12 సంవత్సరాలుగా చినగగ్గంపేట గిరిజనులకు వివాదం కారణంగా ఉండేది సదరు భూమిలో గిరిజనులకు 4ఎకరాలు ఇచ్చుటకు ఇరు వర్గాల వారు అంగీకరించుకొని మిగతా 18 ఎకరాలు అంకంరెడ్డి నూకరాజు కుటుంబ సభ్యులకు గాను నాతవరం తహసిల్దార్ వారికి సోమవారం రాజీ పత్రం అందజేశారు

## నాతవరంలో బిజెపి విజయోత్సవ సంబరాలు

**నాతవరంమే,04,(ప్రజా ప్రతిభ)**

భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఎక్కువ స్థానాలు విజయం సాధించడంతో గత 40 ఏళు ్లగా ప్రాంతీయ పార్టీల ఆధీనంలో గల పశ్చిమ బెంగాల్ బెంగాల్ భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకొని విజయ డంక మోగించిన సందర్భంగా నాతవరం మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి అనంతరం బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు కార్యకర్తలతో కలిసి జరుపుకొన్నారు

## టీవీకే విజయంపై వీసం రామకృష్ణ హర్షం

**- 2029లో వైసీపీదే అధికారం!**

**- కాబోయే తమిళనాడు సీఎం విజయ్‌కు ముందస్తు అభినందనలు**

**- నక్కపల్లిలో స్వీట్లు పంపిణీ చేసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి "వీసం"**



**నక్కపల్లి, మే 4, (ప్రజా ప్రతిభ) :**

తమిళనాడులో టీవీకే పార్టీ విజయం సాధించిందంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నక్కపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకుని సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ.. తమిళనాడులో టీవీకే విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "కాబోయే తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ కి ముందుగానే హృదయపూర్వక అభినందనలు" అని తెలిపారు. విజయ్ నాయకత్వంలో తమిళ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**2029లో వైసీపీదే గెలుపు "వీసం"**

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై స్పందిస్తూ వీసం రామకృష్ణ కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "ప్రజల ఆశీస్సులు, జగనన్న సంక్షేమ పాలన వైసీపీని మళ్లీ గద్దెనెక్కిస్తాయి. 2029లో వైసీపీ విజయం తథ్యం" అని స్పష్టం చేశారు.
టీవీకే విజయ వార్తతో ఉత్సాహంగా మారిన వైసీపీ కార్యకర్తలు నక్కపల్లి కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. దళపతి విజయ్‌కు అభినందనలు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో, వైసిపి మండల అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, రేబాక మాజీ సర్పంచ్, సాదిరెడ్డి శ్రీను, వీసం రాజు, అల్లాడ కొండబాబు, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ నీరు కాస్తా ప్రాణాంతకం బురద

# పురుగులతో వస్తున్న కుళాయి నీరు.. మండిపడుతున్న గ్రామస్తులు

" ఉద్దండపురంలో ఐదు రోజుల తర్వాత వచ్చిన నీళ్లలో పురుగులు.. "తాగితే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి" అంటూ మహిళల ఆవేదన పక్క గ్రామం గోడిచెర్లలో ఇలాంటి నీరే తాగి పలువురు అస్వస్థత.. "మమ్మల్నీ ఆసుపత్రి పాలు చేస్తారా?" అంటూ అధికారులపై ఆగ్రహం





## ఉద్దండ పురం

**నక్కపల్లి, మే 4, (ప్రజా ప్రతిభ) :**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ సరఫరా అవుతున్న తాగునీరు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. ఐదు రోజులుగా కుళాయిలు బొటాబొటా కూడా రాలేదని, తప్పనిసరి పరిస్థితుల్లో మినరల్ వాటర్ కొనుక్కుని దాహం తీర్చుకున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఎట్టకేలకు సోమవారం వచ్చిన నీళ్లు చూసి వారు హతాశులయ్యారు.బురద, పురుగులతో భయానకం కుళాయిల నుంచి వస్తున్న నీరు పూర్తిగా బురదమయంగా ఉండి, అందులో పురుగులు సైతం తిరుగుతున్నాయని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి నీళ్లు మనుషులు తాగడానికా? ప్రాణాలు తీయడానికా? అధికారులకే తెలియాలి" అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నీటిని తాగితే అనేక రోగాల బారిన పడడమే కాకుండా ప్రాణాలే పోయే పరిస్థితి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.



**గోడిచెర్ల ఘటన పునరావృతమా?**

తమ పక్క గ్రామమైన గోడిచెర్లలో ఇటీవల ఇలాంటి కలుషిత నీరు తాగి చాలామంది అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారని ఉద్దండపురం వాసులు గుర్తు చేశారు. "అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి మమ్మల్ని కూడా అదే పరిస్థితికి తీసుకురావాలని చూస్తున్నారా?" అంటూ మహిళలు వాపోయారు.

"ఇలాంటి నీళ్లు తాగి ఆసుపత్రి పాలు కావడం కంటే దాహంతో గొంతు ఎండిపోయి చావడం మేలు" అని వృద్ధులు కన్నీరు పెట్టుకున్నారు.

**అధికారులకు గ్రామస్తుల విజ్ఞప్తి**

"జల్ జీవన్ మిషన్ పేరుతో ప్రాణాంతకమైన నీటిని సరఫరా చేయడం ఆపండి. ఇస్తే మంచినీరు ఇవ్వండి, లేదంటే అసలు ఇవ్వడమే మానేయండి" అంటూ గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. పంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది వెంటనే స్పందించి పైప్‌లైన్‌ను శుభ్రం చేయడంతో పాటు, గ్రామానికి సురక్షితమైన తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని గ్రామ పెద్దలు కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలని కలెక్టర్‌కు వినతి

## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ....

**వెంకటగిరి, మే 4(ప్రజా ప్రతిభ):**

వెంకటగిరి పట్టణ నడిబొడ్డున కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలకు తప్పుడు రికార్డులు సృష్టించి కబ్జా చేసేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నిస్తోందని, వీటిని అడ్డుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఇప్పటికే స్థానిక తహసిల్దార్ కి, శ్రీకాళహస్తి ఆర్డిఓకి అర్జీలు ఇచ్చి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో పట్టణంలోని రాజకీయపక్షాలు, పౌర సేవా సంస్థలు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీగా ఏర్పడి ఆందోళనను ఉదృతం చేసేందుకు సిద్ధపడ్డాయని విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.కె. ప్రసాద్ తెలిపారు. పీజిఆర్ఎస్ లో సోమవారం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఇప్పటికే త్రిభువని సెంటర్లో ఉన్న 45 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని చేజిక్కించుకున్నారని తెలిపారు . తాజాగా తాలూకా సమితి కోసం 1965లో సేకరించిన ఎ 6-61 సెంట్ల భూమిని కాజేయడానికి సిద్ధపడ్డారన్నారు.అప్పటి రెవిన్యూ అధికారులు ప్రభుత్వం సేకరించిన తర్వాత ఫేరడంగుల్లో ఇంప్లిమెంట్ చేయకపోవడం వల్ల అవే పేర్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఫేరడంగుల్లో ఉన్న షేక్ అబ్దుల్ కరీం సాహెబ్, దంపెల్ల వెంకటసుబ్బయ్య పేర్లను వాడుకుని వారికి వారసులుగా ఎవరినో చూపించి ఫేక్ రికార్డు సృష్టించారన్నారు . నిజానికి ఈ స్థలంలో ఉన్న భవనాల్లో1968 నుంచి 2015 వరకు విశ్వోదయ కళాశాల తరగతులు, అనుబంధ హాస్టల్ కూడా నడిచాయి. ఇటీవలే భవనాలు శిథిలావస్థకు చేరడంతో వాటిని తొలగించారని, ప్రభుత్వ కళాశాల అనుభవంలో ఉన్న ఈ ఖాళీ స్థలంలో నివాస గృహాలు ఉన్నట్లు గత తాహసిల్దార్ అనుభవం కూడా ల్యాండ్ మాఫియాకి రాసిచ్చారన్నారు. ఈ తప్పుడు డాక్యుమెంట్ల ఆధారంగా హైకోర్టులో నుంచి ఒక డైరెక్షన్ తెచ్చుకుని రెవెన్యూ అధికారులను లోబరుచుకుని, ఈ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారన్నారు. వెంకటగిరి పట్టణం క్రాస్ రోడ్ సెంటర్లో ఉన్న పెరియవరం రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 109 లో15 కోట్ల రూపాయల విలువ చేసే 2-30 ఎకరం భూమిని కూడా తప్పుడు రికార్డులతో ఆక్రమించేందుకు చూస్తున్నారన్నారు. ఈ స్థలంలో రైతు బజార్, చేపల మార్కెట్ వంటివి పెట్టి ప్రభుత్వం వినియోగించవచ్చునన్నారు. దీనికి సమీపంలోనే ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ సర్వేనెంబర్ 161-3 లోని ఎ 5-29 సెంట్లు స్థలాన్ని కూడా తప్పుడు రికార్డులతో స్వాధీన పరుచుకునే ప్రయత్నంలో ఉన్నారన్నారు. కైవల్యా నది బఫర్ జోన్ ప్రాంతం కూడా నదివరకూ ఆక్రమించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారని, సర్వేనెంబర్ 215 లోని



36 ఎకరాల విస్తీర్ణం కలిగిన అమ్మవారిపేట చెరువు చుట్టూ లేఔట్లు రావడంతో చెరువు లోతట్టు భూమిని కూడా ఆక్రమిస్తున్నందున చుట్టూ ట్యాంక్ బండ్ నిర్మించి చెట్లు నాటాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇటీవల కాలంలో ప్రభుత్వ స్థలాలకు తప్పుడు రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్లు కూడా చేయించుకున్నందున,వీటిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజకీయ నేతలు, అధికారుల అండదండలతో జరిగే ఈ కబ్జాలను అడ్డుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ కోరుతున్నదన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట కృష్ణయ్య, వైసీపీ నాయకులు చిట్టేటి హరికృష్ణ, విశ్వోదయ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి అల్లం రాజా, సిపిఐ నాయకులు ఎస్.నరసింహులు, రైతు కూలీ సంఘం నాయకులు గంగలపూడి కృష్ణారెడ్డి,వి.వి.రమణయ్య పాల్గొన్నారు.

# ఏపీజెఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎంపిక...

## జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్,

## ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు...



**వెంకటగిరి, మే 4 (ప్రజా ప్రతిభ ):**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ (ఏపీజెఎఫ్) తిరుపతి జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్ లో జరిగిన ఫోరం సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు లను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా, కమిటీ సమన్వయకర్తగా పీటర్ ప్రసాద్ ను నియమించారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రసాద్, ట్రెజరర్ గా బి. శ్రీనివాస ప్రసాద్, సెక్రెటరీగా గళ్ళా మహేష్ లను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా జి. దామోదరం, సోమశేఖర్, జి. రాజేష్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లుగా వెంకటేష్, శ్రీనివాసులు, వెంకయ్య, వి. అశోక్ సాయి, హరి బాబు లను ప్రకటించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా బి. ప్రకాష్, వెంకటాద్రి, కుశాల్, హరిబాబు, జి. చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మీడియా అందిపుచ్చుకోవాలన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు ఇప్పించడానికి, గృహ నిర్మాణం కోసం కృషి సాగిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఫోరమ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సమాజ అభివృద్ధి కోసం తమ వంతు సేవ చేయాలన్నారు. అవసరమైతే మరింత మందికి కమిటీలో చోటు కల్పిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రత్యేకంగా అభినందించారు.

# పౌర హక్కుల దినోత్సవ సమావేశాలకు అధికారుల గైర్హాజరు

## - దళితుల హక్కుల పరిరక్షణకు చర్యలు కోరుతూ ఫిర్యాదు

**కుప్పం మే 4 (ప్రజా ప్రతిభ)**



కుప్పం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌మహోదయులకు,నేను కుప్పం మండలం, మల్లన్నూరు పంచాయతీ, పొన్నాంగూరు గ్రామానికి చెందిన ఎస్సీ దళితవాడ నివాసి ఎం. ప్రకాష్, స/శ్రీ డి. మునిరత్నం, ఈ ఫిర్యాదు సమర్పిస్తున్నాను.తేదీ 02-05-2026 (శనివారం) సాయంత్రం 3:30 గంటలకు మండల తహసీల్దార్ గారి అధ్యక్షతన కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్టపల్లి పంచాయతీ, శిగలపల్లి దళితవాడలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం దళితుల అభివృద్ధి మరియు అస్పృశ్యత నిర్మూలన లక్ష్యంగా జరిగింది.అయితే, ఈ సమావేశానికి సుమారు 12 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, కేవలం రెవెన్యూ, మున్సిపాలిటీ, హౌసింగ్ శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరై, మిగతా శాఖల అధికారులు గైర్హాజరు కావడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం.దీని వల్ల దళితవాడ ప్రజల హక్కులు దెబ్బతింటున్నాయి. ప్రతి నెల ఇలాంటి నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వ పథకాలు లక్షిత వర్గాలకు చేరకుండా అవరోధాలు ఏర్పడుతున్నాయి.అందువల్ల మనవి:గైర్హాజరైన అధికారులపై తక్షణ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

భవిష్యత్తులో జరిగే ప్రతి సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశాలు ఇవ్వాలి.దళితుల పట్ల ఉద్దేశపూర్వక వివక్ష ఉన్నట్లు తేలితే, ఎస్సి/ఎస్టీ (ప్రెవెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్ కింద కేసు నమోదు చేయాలి.ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోకపోతే, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని తెలియజేస్తున్నాను.ధన్యవాదాలుఇట్లుఎం. ప్రకాష్స/శ్రీ డి. మునిరత్నంఎస్సీ దళితవాడ, పొన్నాంగూరు గ్రామంమల్లన్నూరు పంచాయతీ, కుప్పం మండలంచిత్తూరు జిల్లాకాపీ-1: జిల్లా కలెక్టర్ గారికి, చిత్తూరు జిల్లాకాపీ-2: సబ్ కలెక్టర్ / ఆర్డీవో గారికి, కుప్పంకాపీ-3: మండల తహసీల్దార్ గారికి, కుప్పంకాపీ-4: మున్సిపల్ కమిషనర్ గారికి, కుప్పంకాపీ-5: జిల్లా ఎస్సీ/ఎస్టీ సంక్షేమ అధికారికికాపీ-6: సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు

# పూరిగుడిసె దగ్ధం - రూ. 20వేలు నష్టం



**పెద్దపంజాణి మే 04 (ప్రజాప్రతిభ).**

పూరిగుడిసె దగ్ధం కావడంతో రూ. 20వేలు నష్టం వాటిల్లిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని బసవరాజుకండ్రిగలో జరిగింది. గ్రామానికి చెందిన ఎల్లప్ప పూరిగుడిసెలో నివసించేవాడు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఆదివారం ఓ మహిళ మృతి చెంది వుండడంతో ఎల్లప్ప అక్కడకి వెళ్ళాడు. అర్ధరాత్రి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరి గుడిసెలో మంటలు చెలరేగాయి. కొంతసేపటికి మంటలు జోరుగా వ్యాపించడంతో పూరిగుడిసె పూర్తిగా దగ్ధమైంది. చుట్టుపక్కల వారు గమనించి మంటలను అదుపు చేసే ప్రయత్నంలో విఫలమయ్యారు. అప్పటికే ఇంట్లోని బియ్యం, దుస్తులు కాలిపోయి సుమారు రూ. 20వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోతున్నాడు. ఈ సంఘటనపైన బాధితుడు మండల తహసీల్దార్, పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపాడు.

# మానవత్వం, ఐక్యత



**వాకాడు మే 4 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లావాకాడు: వాకాడు షాదీ మంజిల్ లో జామియా మసీద్ ఆధ్వర్యంలో ఉచిత ఒడుగులు కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సన్నారెడ్డి ఎస్.కె రంతుల్లా విజ్ఞప్తి మేరకు ఆర్థిక సహాయం అందించి, ఈ కార్యక్రమాన్ని సన్నారెడ్డి పర్యవేక్షించారు. దాదాపు 30 మంది ముస్లిం చిన్నారులు ఒడుగులు చేయించుకున్నారు. ఈ సందర్భంగా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంతో,మానవత్వంతో ఉండాలని కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యం కొన్ని సంప్రదాయాల వలన ఆరోగ్యకరమైన జీవనం కలుగుతుందన్నారు.కార్యక్రమం నిర్వహణకు ఆర్థిక సహాయం అందించి, మైనార్టీల అభివృద్ధికి,సమస్య పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్న విజయ్ శేఖర్ రెడ్డిని మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, మైనార్టీ నాయకులు మీరా మొహిద్దిన్, అమీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ఉచితముగా టోపీలు పంపిణీ

## - ఏ. పి. పి మృదుల

**నెల్లూరు బ్యూరో మే 04(కావలి)(ప్రజా ప్రతిభ):**



వేసవి కాలంలో ఎక్కువగా ఎండల తీవ్రత పెరిగినందున ప్రతి ఒక్కరూ టోపీలు ధరించి,ఎక్కువగా మంచి నీరు తీసుకొని రక్షణ పొందాలని కావలి న్యాయస్థానాల అసిస్టెంట్ పబ్లిక్ ప్రసిస్కోటర్(ఏ పి పి)కె.మృదుల పేర్కొన్నారు.సోమవారం లైఫ్ లైన్ ఫౌండేషన్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో బాటసారులకు, రోడ్డు మార్గంలో చిరు వ్యాపారం చేసుకునే పేదలకు ఉచితముగా టోపీలుపంపిణీ చేయడం జరిగినది.ఏ.పి పి మృదుల మాట్లాడుతూ వడదెబ్బలు తగలకుండా బాటసారులు మంచినీరు ఎక్కువగా తీసుకుని టోపిలు ధరించి ఉష్ణోగ్రత తీవ్రంగా ఉన్నందున రక్షణ పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ,రోడ్ మర్జింలో పూలు ,కూరగాయలు, పండ్లు,అమ్ముకుని జీవించే పేదలు ఎండల తీవ్రతను తట్టుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ పోషణ నిమిత్తం జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. అలాగే ప్రభుత్వం వారు చలివేంద్రాలు అలాగే దాతలు కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరినారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ లైన్ ఫౌండేషన్ మరియు బ్లడ్ డోనర్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో ఉచితంగా టోపీలను పేదలకు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు.

# 34 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం...

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ...**



**వెంకటగిరి , మే 04(ప్రజా ప్రతిభ ):**

ప్రజల సమస్యలను వారి ముంగిటే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం 'గ్రీవెన్స్' ,ప్రతి శుక్రవారం 'ప్రజా దర్బార్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. రాపూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి. జి . ఆర్. యస్ - గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ప్రజలు ఇచ్చే అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఒకరి భూమికి మరొకరికి పాస్ బుక్ లు ఇవ్వడం వంటి అనేక అవకతవకలు జరిగాయని, వాటన్నింటినీ ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. రీ-సర్వే నిర్వహించి, తప్పులను సరిదిద్ది, నిజమైన భూ యజమానులకు, అర్హులైన పేదలకు పట్టాలు మరియు పాస్ బుక్ లు అందజేస్తామని హామీ ఇచ్చారు.?అటవీ పోరంబోకు భూముల్లో సాగు చేసుకుంటున్న పేదలకు రెవెన్యూ శాఖ ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని, అసైనమెంట్ భూములకు సంబంధించి అర్హులైన పేదలకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమం నెల్లూరు జిల్లాలో జరగనుందని,ఈ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ప్రజా దర్బార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

## దగదర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్,26 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు, ఒక కార్ సీజ్.





**నెల్లూరు బ్యూరో మే 04(దగదర్తి)(ప్రజా ప్రతిభ):**

దగదర్తి మండల పరిధిలోని సోమవారం తెల్లవారు జామున దగదర్తి ,బోగోలు, అల్లూరు మండల పోలీస్ సిబ్బందితో కావలి రూరల్ సర్కిల్ సీఐ ఏ. శివ శంకర్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్ లో 26 ద్విచక్ర వాహనాలు,3ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కావలి రూరల్ సర్కిల్ సీఐ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజితా వెజండ్ల ఆదేశాల మేరకు దగదర్తి మండల పరిధిలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించారు. ముందస్తు సమాచారం మేరకు ప్రత్యేక బృందాలు గ్రామాల్లో ఇంటింటి తనిఖీలు చేపట్టి అనుమానితులను గుర్తించే ప్రయత్నం చేశారు.పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు, గంజాయి సరఫరా అనుమానాస్పద వ్యక్తులు, కదలికలు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా ఈ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు తెలిపారు. పోలీసు సిబ్బందితో దగదర్తి వెలుపోడు కవాతు నిర్వహించారు. ఈ చర్యలతో ప్రాంతంలో భద్రతా వ్యవస్థ మరింత బలపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## బిజెపి ఘన విజయంపై వెంకటగిరిలో సంబరాలు...



**వెంకటగిరి, మే 4(ప్రజా ప్రతిభ ):**

ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబందించిన ఎన్నికలు ఫలితాల్లో 5 రాష్టాలలో పోటీచేయగా 3 రాష్ట్రాలలో బిజెపి విజయ దుందుభి మోగించింది. ఈ సందర్భంగా వెంకటగిరిలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ టీ. టీ మణి అధ్వ ర్యంలో సోమవారం ఘనంగా కాశీపేట జంక్షన్ లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్వీట్స్ పంపిణి చేసి, బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ బెంగాల్ లో మమతా బెనర్జీ 15 సంవత్సరాల హిందువులపై వ్యతిరేకపాలన అంతం అయ్యిందని అన్నారు. బెంగాల్ తో పాటు దేశంలో హిందూ చైతన్యం వచ్చిందని అన్నారు. రాక్షసపాలన జరిగిన బెంగాల్ లో ఇక మీదట మోడీ పాలన చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మోడీబోయిన శ్రావణకుమార్, బాలాయపల్లి మండలం కన్వినర్ గోపాల్ నాయుడు, నాయకులు బద్రి మల్లికార్జున్ రావు, సుబ్రహ్మణ్యం, భాస్కర్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**



**నెల్లూరు బ్యూరో మే 04(కావలి)(ప్రజా ప్రతిభ):**

కావలి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమైన మనం అందరం జిల్లాలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి సంఘీభావం తెలిపి సభను విజయవంతం చేద్దామని టిడిపి తమ్ముళ్లకు కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కావలి పట్టణం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురికి 34 లక్షల రూపాయల విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది.ముందుగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఈనెల 27, 28,29 తేదీలలో జరగనున్న మహానాడు కార్యక్రమంతో జిల్లా లో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. అది మన జిల్లా అదృష్టంగా భావిస్తున్నట్లు, టిడిపి శ్రేణులు అందరం కూడా భావించాలన్నారు. రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, టిడిపి పెద్దలు రావడం జరుగుతుందని, ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. పార్టీ తీసుకునే నిర్ణయాలపై ఈ చర్చలో తీర్మానాలు జరుగుతాయన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదినం ఈనెల 28వ తేదీన అద్భుతంగాజరుపుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం చేపట్టిన అంశాలను సమాజానికి తెలియచేసే కార్యక్రమం ఉంటుందన్నారు. 29వ తేదీన పెద్ద బహిరంగ సభ నిర్వహించి పార్టీ శ్రేణులు మాట్లాడతారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన యువ నాయకులు నారా లోకేష్ ఎంపిక అయిన సందర్భంగా,మొట్టమొదటి సారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు కార్యక్రమంలో ప్రత్యేకమైన ప్రసంగం చేయనున్నట్లు తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వం ద్వారా ఎంతో ప్రగతిని అందించిన తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యంతో కూడా



ప్రసంగం చేస్తారన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ పై ప్రసంగించేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు నెల్లూరు జిల్లా కేంద్రం కావటం ఎంతైనా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిలలో ఉండే తెలుగు తమ్ముళ్ల అందరికీ ఓ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మరొకసారి కార్యాచరణ వివరిస్తానన్నారు. మహానాడు కార్యక్రమానికి వచ్చే వారందరికీ మధ్యలో మన కావలి నియోజకవర్గం ఉండటం వలన అందరికీ తగిన సదుపాయాలు అందించాల్సిన అవసరం మన పైన ఎంతైనా ఉంటుందని అందుకు అందరూ సహకరించి, వస్తున్న పార్టీ శ్రేణులకు చేయూతనందించే కార్యక్రమంలో మనం అందరం ఉండాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ మహానాడు కార్యక్రమానికి భూమి పూజ జరుగుతుందన్నారు. కనుక అందరం కూడా బాధ్యతగా ఈ కార్యక్రమం లో పాల్గొని, కావలి నియోజక వర్గానికి మంచి పేరు తెచ్చేవారంగా ఉండాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 40 మంది లబ్ధిదారులకు మొత్తం 37 లక్షల 76 వేల 317 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం ఎల్ఓసీ కింద 1 లక్ష 10 వేల 343 రూపాయల సహాయాన్ని కూడా మంజూరు చేశారు. ఇప్పటి వరకు 25 మందికి 76 లక్షల రూపాయల ఎల్ఓసీ ఆర్థిక సహాయం అందించగా, గతంలో 1607 మందికి పైగా లబ్ధిదారులకు మొత్తం 9 కోట్ల 17 లక్షల 10 వేల 527 రూపాయల ఆర్థికసహాయం అందించినట్లు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,కావలి మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సోమశిల చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు,టిడిపి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## హనుమాన్ శోభాయాత్రకు ఎమ్మెల్యే కురుగొండ్లను ఆహ్వానించిన వి. హెచ్. పి. సభ్యులు...



**వెంకటగిరి, మే 4(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి శాసనసభ్యులు కురుగొం రామకృష్ణని వారి స్వగృహం నందు విశ్వహిందూ పరిషత్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మే 12వ తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా జరగబోవు హనుమాన్ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా ఎ మ్మెల్యే ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ యావత్ హిందూ బంధువులు, యువత సమన్వయంతో, భక్తి భావనతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ గొల్లగుంట మురళి కృష్ణ, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు యంబాని విజయ కుమార్, కార్యదర్శి అలీమిలి మల్లికార్జున, సహ కార్యదర్శి కాసుల సుధాకర్, గో రక్ష దళ్ యారం శ్రీనివాసులు గారు, బిజెపి నాయకులు సాయి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తున్న కుమారుడు నారాయణరెడ్డి



**నెల్లూరు బ్యూరో మే 04(గూడూరు) (ప్రజా ప్రతిభ):**



ఆకలితో ఉన్నవారికి పట్టేడు అన్నం పెట్టడం మించిన పుణ్యం లేదు అని పెద్దలు చెబుతుంటారు. సరిగా ఇదే సూత్రని పాటిస్తూ, తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ్ వీరబాద్ర స్వామి దేవాలయంలో గత 37 ఏళ్ళ నుండి అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది.ఈ సేవ ఏజ్ఞానికి సుమారు 37 ఏళ్ళ క్రితం బీవీ రాఘవరెడ్డి అనే వేక్తి అన్న సంతర్పణ చేసారు. ప్రారంభం లో కేవలం 6 మందికి అన్నదానం చేయడం ప్రారంభించిన అయన తన శక్తి మేరకు ప్రతీ వారం దీనిని నిర్వహించారు. కాలక్రమేణా రాఘవ రెడ్డి మరణానించడంతో ఆహ్ భాధ్యతను అయన కుమారుడు నారాయణరెడ్డి తన బుజాలపై వేసుకున్నారు. ప్రస్తుతం ప్రతీ సోమవారం సుమారు 250 మందికి పైగా ఇక్కడ అన్నదానం జరుగుతోంది. దాత నారాయణరెడ్డి తన తండ్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని దశాబ్దాలుగా ఎక్కడ ఆటంకం కలకుండా నిర్వాహస్తూ అందరి మనస్లు పొందుతున్నారు. ఈ పుణ్య కార్యక్రమం లో వినోద్ మోక్షన్ శివ తదితరులు సేవ దృక్పధంతో సహకరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

## యర్రగొండపాలెం మండల టాపర్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మే 04,(ప్రజా ప్రతిభ).**

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలంలో టాపర్‌గా నిలిచిన బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థిని షేక్ మెహతాబ్, పాఠశాల యాజమాన్యంతో కలిసి సోమవారం మార్కాపురంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి నెలలో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 589 మార్కులు సాధించి మెహతాబ్ యర్రగొండపాలెం మండలంలో టాపర్‌గా నిలిచింది.ఈ సందర్భంగా కలెక్టర్ మెహతాబ్‌ను అభినందించి, ఆమె భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మెహతాబ్ సివిల్స్ రాసి ఐఏఎస్ అవ్వాలనే తన ఆశయాన్ని తెలియజేయగా, కలెక్టర్ ఆమెకు ప్రోత్సాహం అందిస్తూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కృషి, పట్టుదల, ఏకాగ్రతతో చదువుకుంటే విజయాన్ని సాధించవచ్చని సూచించారు. లక్ష్య సాధనలో ఎప్పుడూ అలసిపోకూడదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ విజయ సునీత అన్నారు.అలసటకు లోనుకాకుండా నిరంతరం లక్ష్య సాధనలో నిమగ్నమై ఉండాలని, ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని చేరుకునే దిశగా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలో ప్రథమ స్థానం సాధించిన మెహతాబ్‌కు గోల్డ్ మెడల్, శాలువాతో కలెక్టర్ ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి, బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ బి. కుల్లాయప్ప, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, సురేష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద రక్షణ చర్యలు

### లివరుస ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేలా భారీకేడ్ల ఏర్పాటు

**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మే ( ప్రజా ప్రతిభ)**

మార్కాపురం జిల్లా పొదిలి ఆర్టీసీ బస్టాండ్ ప్రవేశ మార్గం వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఆర్టీసీ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. జిల్లా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు, స్థానిక డిపో మేనేజర్ శంకరావు ఆధ్వర్యంలో బస్టాండ్ ఇన్-గేట్ వద్ద ప్రత్యేక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు.బస్టాండ్ లోపలికి బస్సులు వెళ్లే దారిలో ప్రైవేటు వాహనాలను అడ్డంగా నిలపడం, చిరువ్యాపారులు తోపుడు బండ్లపై వ్యాపారాలు సాగించడంతో డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రద్దీ కారణంగానే గత కొంతకాలంగా వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన అధికారులు, ప్రవేశ మార్గం వద్ద భారీకేడ్లను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. అధికారుల ఈ సత్వర నిర్ణయంపై ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల వల్ల బస్సుల రాకపోకలు సాఫీగా జరగడమే కాకుండా, ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

### మేడపి గ్రామంలో ఈదురు గాలులకు

# మూడు ముక్కలైన ధ్వజస్తంభం





**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మే 04,(ప్రజా ప్రతిభ).**

త్రిపురాంతకం మండలం, మేడపి గ్రామం లోఆదివారం అర్ధరాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులు మేడపి గ్రామ శివారులోని పురాతన సీతారామాంజనేయ స్వామి ఆలయానికి భారీ నష్టాన్ని కలిగించాయి. ఆలయ ప్రాంగణంలో నిలువుగా ఉన్న ధ్వజస్తంభం ఒక్కసారిగా విరిగి మూడు ముక్కలుగా నేలకూలింది.గ్రామస్థుల సమాచారం మేరకు, ఈ ధ్వజస్తంభం దశాబ్దాల చరిత్ర కలిగి ఉండి, ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు ప్రతీకగా నిలిచింది. బలమైన గాలుల తీవ్రతను తట్టుకోలేకపోవడంతో అది విరిగిపోయిందని భావిస్తున్నారు. ధ్వజస్తంభం కూలిన సమయంలో ఆలయం పరిసర ప్రాంతంలో ఎవరూ లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.సోమవారం ఉదయం ఘటన విషయం తెలిసిన వెంటనే గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని నష్టం పరిశీలించారు. విరిగిపోయిన ధ్వజస్తంభాన్ని చూసి భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ధ్వజస్తంభం పునర్నిర్మాణం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఆలయ నిర్మాణ బలపరిచే చర్యలు కూడా చేపడతామని వెల్లడించారు.గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, భక్తులు త్వరగా ధ్వజస్తంభాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# వెలుగొండ వెంటనే పూర్తి చేయాలి

**- రాయలసీమ నీటి హక్కుల కోసం గళం,,**

**అన్నా రాంబాబు, బూచేపల్లి శివా ప్రసాద్ రెడ్డి.**

**- మార్కాపురం సదస్సు నుంచి**

**స్పష్టమైన హెచ్చరిక చేసిన నాయకులు**







**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్ సోమవారం ప్రజా ఆవేదనతో నిండిపోయింది. వెలుగొండ ప్రాజెక్టు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, కృష్ణా జలాల పంపిణి అంశాలపై నిర్వహించిన భారీ సదస్సు ప్రాంతీయ అసమానతలపై గట్టి స్వరంగా మారింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, రైతులు, కార్యకర్తలు హాజరై నీటి సమస్యలపై తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సదస్సు ప్రారంభం నుంచే ఒకే నినాదం ప్రతిధ్వనించింది. వెలుగొండ ప్రాజెక్టును ఇకపై వాయిదా వేయకూడదు. వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందించాలి. దశాబ్దాలుగా సాగుతున్న ఈ ప్రాజెక్టు ఆలస్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. సాగునీరు లేక పంటలు విఫలమవుతున్నాయని, తాగునీటి సమస్య మరింత తీవ్రమవుతోందని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో నీటి కొరత సామాన్య సమస్య కాదు, అది ప్రజల జీవన విధానాన్నే ప్రభావితం చేస్తోందని సమావేశంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రతి పంట సీజన్‌లో రైతులు అనిశ్చితి ఎదుర్కొంటున్నారని, బోర్లు తవ్వడం తప్ప మార్గం లేకపోయిందని చెప్పారు. 700 నుంచి 1000 అడుగుల లోతులో బోర్లు తవ్వినా నీరు రాని పరిస్థితి నెలకొన్నదని, అప్పుల భారంతో రైతులు కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, అనేక గ్రామాల్లో తాగునీటి కోసం రోజువారీ పోరాటం కొనసాగుతోందని వివరించారు. మహిళలు తెల్లవారుజాము నుంచే నీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం వెలుగొండ ప్రాజెక్టు, రాయలసీమ ఎత్తిపోతల పథకం మాత్రమేనని స్పష్టం చేశారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ, వెలుగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రాజెక్టు అని పేర్కొన్నారు. మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి ప్రాంతాల్లో నీటి కొరత ఎంత తీవ్రంగా ఉందో వివరించారు. రైతులు ఎంతో కష్టపడి బోర్లు తవ్వినా ఫలితం లేకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రాజెక్టు పూర్తైతే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని చెప్పారు. ప్రాంతానికి న్యాయం చేయాలంటే ప్రజల ఐక్య పోరాటం తప్ప మార్గం లేదని పిలుపునిచ్చారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యమే ప్రాజెక్టు ఆలస్యానికి ప్రధాన కారణమని విమర్శించారు. ఒక దశలో ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై పత్రాలకే పరిమితమైందని తెలిపారు. ప్రారంభించిన పనులు మధ్యలో ఆగిపోవడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని చెప్పారు. ప్రస్తుతం కూడా పనులు ఆశించిన వేగంతో సాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలస్యం కొనసాగితే ఖర్చు పెరుగుతుందని, ప్రజల నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రాజెక్టు పూర్తైతే వ్యవసాయం బలపడటంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ, పరిహారం సమస్యను తీవ్రంగా ప్రస్తావించారు. మార్కాపురం, గిద్దలూరు, వైపాడు ప్రాంతాల ప్రజలకు ఇవ్వాల్సిన 80 కోట్ల పరిహారం ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇళ్లు కోల్పోయిన కుటుంబాలు నెలలుగా ఎదురుచూస్తున్నాయని, ఆలస్యం వల్ల వారి జీవితం సంక్షోభంలో పడిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహారం విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.తాటిపత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు అమలులో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను వివరించారు. నీటి వినియోగంలో ఉన్న అసమానతలు ప్రాజెక్టు పురోగతిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే భూగర్భ జలాలపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని చెప్పారు. ఆరోగ్య, రవాణా రంగాల్లో వెనుకబాటుతనం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పారిశ్రామిక అభివృద్ధి లేక యువతకు అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కృష్ణా జలాల పంపిణి అంశం సమావేశంలో ప్రధాన చర్చగా మారింది. నీటి పంపిణిలో సమానత్వం పాటించాలని, ప్రతి ప్రాంతానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జల హక్కులు రాజకీయాలకే పరిమితం కాకుండా ప్రజల జీవన హక్కులుగా గుర్తించాలని స్పష్టం చేశారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాముఖ్యతను కూడా వక్తలు వివరించారు. ఈ పథకం పూర్తైతే ప్రాంతంలో ఎడారి పరిస్థితులు తగ్గి వ్యవసాయం పుంజుకుంటుందని చెప్పారు. సాగునీటి విస్తీర్ణం పెరిగి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గుతుందని వివరించారు.సదస్సులో పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. వెలుగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలి. పెండింగ్‌లో ఉన్న 80 కోట్ల పరిహారం విడుదల చేయాలి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేయాలి. అర్ధవిట్ట మండల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించాలి. నీటి పంపిణిలో సమానత్వం పాటించాలి. ప్రాంతీయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు.సదస్సు ముగింపులో ఒకే సందేశం స్పష్టంగా వినిపించింది. రాయలసీమ అభివృద్ధి అంటే నీటి సమస్య పరిష్కారమే. వెలుగొండ, ఎత్తిపోతల పథకాలు పూర్తి కాకుండా ప్రాంతానికి భవిష్యత్తు లేదు. ప్రజల ఐక్యతతో పోరాటం కొనసాగితేనే న్యాయం సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రాజెక్టులను పూర్తి చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.రాయలసీమలో నీటి కోసం సాగుతున్న పోరాటం మరోసారి ఉధృతమైంది. మార్కాపురం సదస్సు ఆ పోరాటానికి కొత్త దిశను ఇచ్చిందని చెప్పవచ్చు. ఇక చర్యలే కావాలి, హామీలు కాదు అన్న సందేశంతో సభ ముగిసింది.

## అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

**- అర్జీల పరిష్కారంలో జాప్యం వహించొద్దు**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొంద్రు వెంకటేశ్వర్లు,మే 04( ప్రజా ప్రతిభ)**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన వినతుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆమె పాల్గొని బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎంతో ఆశతో కలెక్టరేట్‌కు వస్తుంటారని, వారి విన్నపాలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్జీల పరిష్కార ప్రక్రియ మందకొడిగా సాగడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేలో మొత్తం 169 అర్జీలు వచ్చాయి. వీటిలో అత్యధికంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి 108, ఉండగా, ఇతర సమస్యలపై 61 విన్నపాలు అందాయి. ఇప్పటివరకు అందిన అర్జీలలో కనీసం 10 శాతం కూడా పరిష్కారం కాకపోవడంపై కలెక్టర్ అధికారులను నిలదీశారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని, తదుపరి సమీక్ష నాటికి పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గాలని కలెక్టర్ విజయ సునీత ఆదేశించారు.

## కారుమూరి నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికిన పిఎల్పి యాదవ్



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్సీపీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, హాజరుకావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాగతం పలికాయి. పట్టణంలోకి వచ్చిన నాగేశ్వరరావుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆత్మీయంగా స్వాగతం అందించారు. సాలువాతో సత్కరించి, గజమాలతో అభినందనలు తెలిపారు. పార్టీకి కట్టుబడి పనిచేస్తున్న నాయకులు ఈ సందర్భంగా ఐక్యంగా కనిపించారు. పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, కడెం వెంకటేశ్వర్లు యాదవ్, బోరి గొర్ల అజయ్ యాదవ్ తదితరులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు రాకతో పార్టీ కార్యకలాపాలకు మరింత ఊపిరి వస్తుందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తేనే పార్టీకి బలం పెరుగుతుందని స్పష్టం చేశారు. మార్కాపురంలో జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

## బీజేపీ ఘన విజయోత్సవం

**మూడు రాష్ట్రాల గెలుపుతో మిన్నంటిన సంబరాలు**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొంద్రు వెంకటేశ్వర్లు 04( ప్రజా ప్రతిభ)**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయం సాధించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మార్కాపురం పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవాలను నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ నాయకులు పి.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి గడియార స్తంభం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గడియార స్తంభం వద్ద బాణాసంచా కాల్చి, అనంతరం దోర్నాల బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.వి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం సాగుతోందని, ప్రజలు అభివృద్ధి మరియు సుస్థిరత వైపు మొగ్గు చూపుతున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లోనూ బీజేపీ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, డి. చంద్రశేఖర్, డాక్టర్ ఎం. కిరణ్రాజ, శ్రీకాంత్, డి. రాజు, మద్దెల ప్రసాద్, గుమ్మ రాఘవేంద్ర, గురుమూర్తి, నారాయణమ్మ, మురళి, పొట్టి సుబ్బారావు, జి. శేషి రెడ్డి, అచ్యుత విటల్ తదితరులు పాల్గొన్నారు.

# కటూరు బాలరాజు దశదినకర్మలో పాల్గొన్న అన్నా రాంబాబు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం కోమరోలు మండలం నర్సింహునిపల్లె గ్రామంలో నిర్వహించిన కటూరు బాలరాజు దశదినకర్మ కార్యక్రమం విషాద వాతావరణంలో జరిగింది. ప్రముఖ న్యాయవాది బాలరాజు ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు కార్యక్రమానికి హాజరై బాలరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాలరాజు సామాజికంగా చురుకుగా పనిచేసిన వ్యక్తి అని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండేవారని గుర్తుచేశారు. గ్రామానికి, పరిసర ప్రాంతాలకు బాలరాజు చేసిన సేవలు మరవలేనివని తెలిపారు. న్యాయవాదిగా మాత్రమే కాకుండా ప్రజా సేవలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన మృతి స్థానికంగా తీరని లోటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ బాలరాజు న్యాయం కోసం పోరాడిన వ్యక్తి అని గుర్తుచేశారు. అనేక పేద కుటుంబాలకు న్యాయ సహాయం అందించారని, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులు సాంప్రదాయ విధానంలో కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై బాలరాజు జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బాలరాజు చూపిన మార్గంలో ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను



కొనసాగించాలని పలువురు సంకల్పం వ్యక్తం చేశారు. నర్సింహునిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమం బాలరాజుపై ఉన్న అభిమానాన్ని మరోసారి తెలియజేసింది. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామం మొత్తం ఒకటిగా నిలిచింది.

## చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం..

### లింగ వివక్షకు ముగింపు పలకాలన్న పిలుపు..

### మేదరమెట్లలో మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం..





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):

అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలోని మేదరమెట్ల ఎస్ ఈ కాలనీలో సోమవారం మహిళలకు చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ చట్టాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అద్దంకి రూరల్ సి ఐ మల్లికార్జున మాట్లాడుతూ చట్టాలు రూపొందించడం ఎంత ముఖ్యమో, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం అంతకంటే ముఖ్యమని తెలిపారు. చాలామంది చట్టాలపై అవగాహన లేక దళారుల చేతుల్లో మోసపోతున్నారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి తన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. మహిళలపై, బాలికలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఆపదలో ఉన్న వారు పోలీస్ సహాయం కోసం 112 కు సమాచారం ఇస్తే వెంటనే స్పందించి రక్షణ కల్పిస్తామని చెప్పారు. మేదరమెట్ల ఎస్సై ఎస్ కె రఫీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వైపు ఆకర్షితమవడం ఆందోళనకరమని తెలిపారు. అలవాట్లకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం గమనిస్తూ ఉండాలని, మంచి మార్గంలో నడిపించాలని సూచించారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటేనే యువత దారి తప్పకుండా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో హెల్ప్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలను వివరించారు. గృహహింస, ఆస్తి హక్కులు, బాలల హక్కులపై స్పష్టమైన సమాచారం అందించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి దుర్గా సురేంద్ర, మహేష్, వివిధ మండలాల అవుట్ రీచ్ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు చురుకుగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మేదరమెట్లలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం మహిళల్లో చట్టాలపై స్పష్టత పెంచింది. సమాజంలో లింగ వివక్షను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ప్రజా ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం లక్ష్యం..

### - మీకోసం కార్యక్రమంలో 33 అర్జీలు స్వీకరణ..

### - బాధితులకు వేగంగా న్యాయం చేయాలని పోలీసుల దిశానిర్దేశం..





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమానికి స్పందన పెరుగుతోంది. సోమవారం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఫిర్యాదులను అధికారులకు సమర్పించారు. మొత్తం 33 అర్జీలు స్వీకరించారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కాపురం ఉపవిభాగానికి చెందిన అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలను వ్రాతపూర్వకంగా అందజేశారు. అధికారులు ఒక్కొక్కరితో ముఖాముఖీగా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. సివిల్ వివాదాలు, భూ తగాదాలు, ఆర్థిక సమస్యలు, మోసపూరిత వ్యవహారాలు, కుటుంబ కలహాలు, అత్తరింటి వేధింపులు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అందిన అర్జీలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపించి వేగంగా విచారణ చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును ప్రాధాన్యంతో చూడాలని సూచించారు. ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించాలనే దిశగా అధికారులు దృష్టి సారించారు. జిల్లా కేంద్రానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీప పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, ఉపవిభాగ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ప్రతి అర్జీని స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మార్కాపురం, త్రిపురాంతకం, పామూరు ప్రాంతాలకు చెందిన సర్కిల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యలను వినడం, వెంటనే స్పందించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. మీకోసం కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉన్న సమస్య పరిష్కార వేదికగా నిలుస్తోంది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం పొందుతున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# కొనకనమిట్లలో విద్యుత్ శాఖ దందా బట్టబయలు

### - చలానా లేకుండా స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు.

### - రైతులపై డబ్బుల దోపిడీ ఆరోపణలు.

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, కొనకనమిట్ల మండలంలో విద్యుత్ శాఖ పనితీరుపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను పక్కన పెట్టి స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని, రైతుల అవసరాలను విస్మరించి డబ్బు తీసుకున్నవారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చలానా లేకుండా సామగ్రి ఏర్పాటు చేయడం, మరమ్మత్తుల పేరుతో భారీగా వసూళ్లు జరపడం వంటి అంశాలు బయటకు రావడంతో మండల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్థానికంగా సేకరించిన సమాచారం ప్రకారం, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటులో పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారిక అనుమతులు లేకుండా, చలానాలు జారీ చేయకుండా పనులు కొనసాగుతున్నాయని రైతులు చెబుతున్నారు. అవసరమైన చోట్ల సౌకర్యాలు కల్పించకుండా, సంబంధం లేని ప్రదేశాల్లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బోర్లు లేకపోయినా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసిన ఘటనలు బయటకు వచ్చాయి. అదే సమయంలో నిజంగా అవసరం ఉన్న రైతులకు మాత్రం కనెక్షన్లు ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమే కాకుండా అక్రమాలకు సంకేతమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరమ్మత్తుల పేరుతో కూడా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. చిన్నపాటి పనులకే వేల రూపాయలు తీసుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లో పది వేల వరకు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. డబ్బు ఇవ్వకపోతే పనులు ఆలస్యం చేస్తున్నారని, సేవలు అందించడంలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని మండలంలోని పలు గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ల పంపిణీలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగదు చెల్లించినవారికే ముందుగా సరఫరా చేస్తూ, మిగిలినవారిని నెలల తరబడి వేచిచూసేలా చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఎక్కువ మొత్తంలో డబ్బు ఇచ్చినవారికి వెంటనే కనెక్షన్లు ఇస్తున్నారని, ఇది స్పష్టమైన అన్యాయం అని పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖలో ఈ పరిస్థితులు నెలకొన్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక స్థాయిలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకునే వారు లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తున్నదని









అంటున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు న్యాయం జరిగేలా పారదర్శక విధానం అమలు చేయాలని, చలానా వ్యవస్థను తప్పనిసరి చేయాలని కోరుతున్నారు. కొనకనమిట్ల మండలంలో వెలుగులోకి వచ్చిన ఈ ఆరోపణలు విద్యుత్ శాఖ పనితీరుపై అనుమానాలు పెంచుతున్నాయి. తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల అసంతృప్తి మరింత పెరిగే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## చిన్నారిపై కుక్కల దాడి,,

# ముక్కుకు తీవ్ర గాయాలు..

### ఆసుపత్రికి తరలింపు,,మున్సిపల్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం..



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 04, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణం 17వ వార్డు భగత్ సింగ్ కాలనీలో చిన్నారిపై కుక్కలు దాడి చేసిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. షైక్ వలి అనే ఆరు సంవత్సరాల బాలుడు ఉదయం ఇంటి సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేశాయి. దాడిలో బాలుడి ముక్కుకు తీవ్ర గాయాలు కావడంతో అతను రక్తస్రావంతో కేకలు వేశాడు. వెంటనే స్పందించిన స్థానికులు కుక్కలను తరిమి బాలుడిని రక్షించారు. అనంతరం అతనిని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనతో భగత్ సింగ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో భయం నెలకొంది. వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వీధి కుక్కల సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలో కుక్కల సంఖ్య పెరుగుతుండగా నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా చిన్నారుల భద్రతపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కలను పట్టుకుని తరలించే కార్యక్రమాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేస్తే మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనతో మున్సిపల్ వ్యవస్థపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తమిళనాడులో విజయ్ విజయానికి అభినందనలు

### - ప్రజల ఆశలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపు.

### యర్రగొండపాలెం నియోజకవర్గ

### శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్




మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):

తమిళనాడు రాజకీయాల్లో చోటుచేసుకున్న తాజా పరిణామాల నేపథ్యంలో విజయ్ సాధించిన విజయంపై యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. మహనీయులు పుట్టిన గడ్డగా, ఆధ్యాత్మిక వైభవంతో, సాంస్కృతిక సమ్మేళనంతో ప్రత్యేకత పొందిన తమిళనాడులో ఈ విజయం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. వేలాది దేవాలయాల సంప్రదాయం, విభిన్న సంస్కృతుల సమ్మేళనం, స్వాభిమానంతో నిలిచిన ప్రజల మద్దతుతో సాధించిన ఈ విజయానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఈ విజయం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. పెరియార్ ఆలోచనలకు స్ఫూర్తిగా, సామాజిక సమానత్వం, స్వాభిమానానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగాలని సూచించారు. తమిళ సంస్కృతిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం నాయకత్వానికి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. తమిళనాడులో ఈ రాజకీయ ప్రస్థానం భవిష్యత్తులో చరిత్రలో చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసం నిలబెట్టే విధంగా పాలన కొనసాగితేనే ఈ విజయం సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.

# విజయ్ విజయంతో మళ్లీ చర్చలో పవన్ రాజకీయాలు..

## - నాయకత్వం, వ్యూహం, సామాజిక సమీకరణాలే నిర్ణయాత్మకం..

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు దక్షిణ భారత రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీశాయి.సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నాయకత్వం తొలి ప్రయత్నంలోనే గట్టి ప్రభావం చూపడం విశేషంగా మారింది. ఈ పరిణామం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా చర్చకు కారణమైంది.మార్కాపురం వైస్సార్సీపీ టౌన్ సెక్రటరీ కుందురు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తమిళనాడులో ఏర్పడిన రాజకీయవాతావరణాన్ని విజయ్ సమర్థంగా అర్థం చేసుకుని దానిని తనకు అనుకూలంగా మలుచుకున్నారని తెలిపారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, ప్రత్యామ్నాయ నాయకత్వంపై ఉన్న ఆకాంక్షలను సమీకరించడం ఆయనకు కలిసొచ్చిన ప్రధాన అంశమని పేర్కొన్నారు.సినీ నటులుగా ప్రజాదరణ ఉన్నప్పటికీ, రాజకీయ విజయానికి అది ఒక్కటే సరిపోదని అన్నారు. తమిళనాడులో ప్రధాన పార్టీలపై పెరిగిన వ్యతిరేకత, యువతలో ఉన్న ఉత్సాహం, మహిళలు మరియు పలు వర్గాల మద్దతు విజయ్‌కు బలంగా మారాయని వివరించారు. ఒకే లక్ష్యంతో, స్పష్టమైన దిశలో ముందుకు సాగడం విజయానికి కారణమైందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని, అదే సమయంలో రెండు ప్రధాన పార్టీలు బలంగా నిలిచాయని చెప్పారు. ఒకవైపు పాత రాజకీయ అనుభవం, మరోవైపు భావోద్వేగ అనుసంధానం కలిగిన నాయకత్వం ఉండటంతో కొత్త పార్టీకి స్థానం సంపాదించడం కష్టమైందని వివరించారు. పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన సమయంలోనే సమయం, పరిస్థితులు అనుకూలంగా లేకపోయాయని అభిప్రాయపడ్డారు. కూటముల విషయంలో స్పష్టత లోపించడం, తరచూ మారిన రాజకీయ నిర్ణయాలు ప్రజల్లో సందిగ్ధతను కలిగించాయని తెలిపారు. ఒక స్థిరమైన వ్యూహంతో ముందుకు సాగకపోవడం వల్ల విస్తృత మద్దతు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు.అయితే పవన్ కళ్యాణ్ ప్రస్థానాన్ని పూర్తిగా విఫలంగా చూడలేమని కూడా పేర్కొన్నారు. తనకు ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా ముందుకు సాగాలనే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాల్లో ఒక్కసారిగా విజయం సాధించడం కంటే, స్థిరంగా ఎదగడం కూడా ఒక ప్రక్రియ అని అభిప్రాయపడ్డారు.తమిళనాడులో విజయ్ విషయంలో పరిస్థితులు అనుకూలంగా మారినట్లు కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రధాన పార్టీల మధ్య ఏర్పడిన ఖాళీ, కొత్త



నాయకత్వానికి ఉన్న అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకోవడం ఆయనకు కలిసొచ్చిందని చెప్పారు. యువత, మహిళలు, పలు సామాజిక వర్గాల మద్దతు ఒకే దిశగా చేరడం కీలక పాత్ర పోషించిందని వివరించారు.రాజకీయాల్లో వ్యక్తిగత ప్రజాదరణకు తోడు బలమైన వ్యవస్థ, కార్యాచరణ, వ్యూహాత్మక నిర్ణయాలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకుని, వాటిని సానుకూల దిశగా మలచగల నాయకత్వం ఉన్నప్పుడు మాత్రమే విజయం సాధ్యమవుతుందని అన్నారు.రెండు రాష్ట్రాల్లోని సామాజిక, రాజకీయ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండటమే ఫలితాల్లో తేడాకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఒకే నమూనాను అన్ని ప్రాంతాల్లో అమలు చేయడం సాధ్యం కాదని, ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక పరిస్థితులు ఉంటాయని వివరించారు.రాబోయే రోజుల్లో ఈ రెండు రాజకీయ ప్రస్థానాలు ఎలా మలుపు తిరుగుతాయన్నది ఆసక్తికరంగా మారిందని తెలిపారు. ప్రజల ఆశలు, అభిలాషలు, మారుతున

# మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం..

## మార్కాపురంలో ర్యాలీ, సంబరాలు..

### - బాణాసంచా, మిఠాయిల పంపిణీతో ఉత్సాహం..



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిన నేపథ్యంలో మార్కాపురం పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గడియార స్తంభం వరకు కొనసాగింది. అక్కడ బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం దోర్నాల బస్టాండ్ ప్రాంతంలో మిఠాయిలు పంపిణీ చేశారు.పార్టీ నాయకుడు పివి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా నినాదాలతో పట్టణం మార్మోగింది. పార్టీ జెండాలు ఊపుతూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీ ప్రభంజనం కొనసాగుతోందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి, సుస్థిర పాలనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ప్రజలు స్థిరత్వం, అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే వరుసగా పార్టీకి విజయం లభిస్తోందని చెప్పారు.ఇకముందు జరిగే ఎన్నికల్లో కూడా పార్టీకి విజయాలు సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా పనిచేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.కార్యక్రమంలో శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, చంద్రశేఖర్, కిరణ్ రాజ్, శ్రీకాంత్, రాజు, మద్దెల ప్రసాద్, గుమ్మ రాఘవేంద్ర, గురుమూర్తి, నారాయణమ్మ, మురళి, పొట్టి సుబ్బారావు, శేషి రెడ్డి, అచ్యుత విటల్ తదితరులు పాల్గొన్నారు.మార్కాపురంలో జరిగిన ఈ సంబరాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచాయి. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తేనే పార్టీ బలం పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

# మూడియాల ఓబుల రెడ్డి మృతి..

## నివాళులర్పించిన తాటిపర్తి చంద్రశేఖర్..




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,,పెద్దారవీడు మండలం, శివాపురం గ్రామంలో విషాదం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మూడియాల ఓబుల రెడ్డి మృతి చెందడం పార్టీ శ్రేణుల్లో దుఃఖాన్ని మిగిల్చింది.విషయం తెలిసిన వెంటనే యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ శివాపురం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఓబుల రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని, ఆయన సేవలు చిరస్మరణీయమని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఓబుల రెడ్డి సామాజిక, రాజకీయంగా చురుకుగా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని పలువురు పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారని, పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తుచేశారు.ఆయన మరణం గ్రామానికి తీరని లోటుగా మారిందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.శివాపురం గ్రామంలో జరిగిన ఈ ఘటనతో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. ఓబుల రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకుంటూ గ్రామస్తులు నివాళులర్పించారు.

# గిద్దలూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్‌గా షేక్ ఖాసిం షరీఫ్ నియామకం.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

గిద్దలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగానికి కొత్త బాధ్యతలు కేటాయించబడ్డాయి. కంభం పట్టణానికి చెందిన షేక్ ఖాసిం షరీఫ్‌ను మైనార్టీ సెల్ చైర్మన్‌గా నియమించారు. ఈ నియామకం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగానికి బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సాదాసీదాగా సాగింది.ఈ సందర్భంగా మాట్లాడిన మహబూబ్ వలి, పార్టీ బలోపేతం దిశగా కట్టుబడి పని చేయాలని సూచించారు. మైనార్టీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నదని చెప్పారు. పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.షేక్ ఖాసిం షరీఫ్ నియామకంతో గిద్దలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం అందుకుంటాయని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక స్థాయిలో మైనార్టీ వర్గాల అనుసంధానానికి ఈ నియామకం తోడ్పడుతుందని తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన ఖాసిం షరీఫ్, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం పని చేస్తానని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖాసిం షరీఫ్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.గిద్దలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఒంటరి పోరాటంతో అద్భుత విజయం..

## పొత్తులు లేకుండా సాధించిన రాజకీయ మైలురాయి..

### ధైర్యం, పట్టుదల ఉంటే విజయం తప్పదన్న సందేశం..



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

రాజకీయాల్లో ఒంటరిగా ముందుకు సాగడం సాధారణ విషయం కాదు. స్థిరమైన వ్యవస్థలు, భారీ వనరులు, కూటములపై ఆధారపడే రాజకీయ వాతావరణంలో స్వతంత్రంగా పార్టీ స్థాపించి విజయం సాధించడం అరుదైన ఘట్టంగా మారింది. ఇటువంటి విజయం సాధించిన నాయకత్వం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.మార్కాపురం వైస్సార్సీపీ టౌన్ సెక్రటరీ కుందురు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పార్టీని సొంతంగా నిర్మించుకోవడం ఒక పెద్ద సవాలుగా నిలుస్తుందని తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి పొత్తుల కోసం ఇతర పార్టీలను ఆశ్రయించకుండా, తమ సిద్ధాంతాలతో ముందుకు సాగడం వల్లే ప్రజల్లో నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తల చేత ఇతర పార్టీ జెండాలు మోయించకుండా, తమ ఆలోచనలపైనే నిలబడి పనిచేయడం నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని అన్నారు. ఇది సాధారణ రాజకీయాలకు భిన్నమైన మార్గమని, ప్రజలు ఈ విధానాన్ని స్వాగతించారని చెప్పారు.ఎన్నో ఒత్తిళ్లు, వేధింపులు, బెదిరింపులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా నిలబడటం ఈ ప్రయాణంలో కీలక ఘట్టమని వివరించారు. రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు సహజమే అయినప్పటికీ, వాటిని ఎదుర్కొని ముందుకు సాగడం నాయకత్వ ధైర్యాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు.ప్రజలతో నేరుగా అనుసంధానం ఏర్పరచుకుని, వారి సమస్యలను వినడం, పరిష్కారానికి కృషి చేయడం ద్వారా విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు. ప్రజలతో బలమైన అనుబంధం ఏర్పడినప్పుడు మాత్రమే స్థిరమైన మద్దతు లభిస్తుందని అన్నారు.ఈ విజయం ఒక్కరోజులో సాధించిందే కాదని, దీని వెనుక దీర్ఘకాలిక కృషి, ప్రణాళిక, పట్టుదల ఉన్నాయని వివరించారు. ప్రతి గ్రామం, ప్రతి వర్గాన్ని చేరుకునే విధంగా పనిచేయడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని చెప్పారు.ధైర్యం ఉంటేనే విజయానికి మార్గం సుగమమవుతుందని, పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఈ సంఘటన స్పష్టం చేస్తోందని తెలిపారు.పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా సంకల్పం బలంగా ఉంటే విజయం సాధ్యమేనని పేర్కొన్నారు.రాజకీయాల్లో ప్రజాదరణ మాత్రమే సరిపోదని, దానికి తోడు బలమైన సంస్థాగత నిర్మాణం, స్పష్టమైన దిశ, నిరంతర కృషి అవసరమని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను అర్థం చేసుకుని వాటిని నెరవేర్చే దిశగా ముందుకు సాగినప్పుడు మాత్రమే విజయం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ విజయంతో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఆలోచించే వారికి కొత్త ధైర్యం కలిగిందని పేర్కొన్నారు. స్వతంత్రంగా ఎదగాలని భావించే నాయకులకు ఇది ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు.భవిష్యత్తులో ఇలాంటి మార్పులు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు కొత్త నాయకత్వాన్ని స్వాగతించే దిశగా ముందుకు సాగుతున్నారని అభిప్రాయపడ్డారు. ఒంటరి పోరాటం ద్వారా సాధించిన ఈ విజయం రాజకీయాల్లో కొత్త దిశను సూచిస్తోందని తెలిపారు.ఈ పరిణామం రాబోయే ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పును అందించగల నాయకత్వానికి మద్దతు ఇస్తున్నారని ఈ విజయం స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు.

### ఆలయాలు, ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్..

# చోరీ సొత్తు స్వాధీనం,

# పోలీసుల చాకచక్యం..





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మే 04, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, కంభం, అర్ధవీడు మండలాల్లో ఆలయాలు, ఇళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని మార్కాపురం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తున్న భూపని సాయి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, ఇటీవల కంభం, అర్ధవీడు ప్రాంతాల్లో పలు ఆలయాలు, గృహాల్లో జరిగిన చోరీ ఘటనలు ప్రజల్లో ఆందోళనకు దారితీశాయి. ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించారు. గమనికలు సేకరించి, సమాచారం ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి ఐదు లక్షల విలువ కలిగిన 40 గ్రాముల బంగారు నగలు, 20 తులాల వెండి పట్టీలు, 20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన సొత్తు మొత్తం తిరిగి పొందడంతో బాధితులు ఊరట చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు చెడు అలవాట్లకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఆలయాలు, ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో చోరీలు చేసినట్లు గుర్తించారు.ఈ కేసులను వేగంగా ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేయడంలో కంభం ఉపవిభాగానికి చెందిన సర్కిల్ అధికారి మల్లికార్జునరావు, కంభం మండల స్థాయి అధికారి శివకృష్ణారెడ్డి, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రంగస్వామి కీలక పాత్ర పోషించారు. వారి పనితీరును జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.ప్రాంతంలో జరుగుతున్న దొంగతనాలపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం ఇవ్వాలని ప్రజలను పోలీసులు కోరారు. భద్రతా చర్యలు పాటించడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సూచించారు.ఈ ఘటనతో కంభం, అర్ధవీడు ప్రాంతాల్లో ప్రజల్లో కొంత ఊరట నెలకొంది. పోలీసుల వేగవంతమైన చర్యలతో చోరీ కేసులు ఛేదించబడటం విశేషంగా మారింది.

## ఒడుదుడుకుల మధ్య లాభపడ్డ సూచీలు..

సెన్సెక్స్ 356 పాయింట్లు ప్లస్


స్వల్ప లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 356 పాయింట్లు పెరిగి 77,269 వద్ద క్లోజ్

నిఫ్టీ 121 పాయింట్లు లాభపడి 24,119 వద్ద స్థిరపడింది

ఐటీ, బ్యాంకింగ్ రంగాల అమ్మకాల ఒత్తిడితో తగ్గిన లాభాలు


రియల్టీ, మెటల్ షేర్లు రాణించగా, మిడ్‌క్యాప్ సూచీలు లాభపడ్డాయి



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. అయితే, ట్రేడింగ్ ప్రారంభంలో నమోదైన భారీ లాభాలను చివరికి నిలుపుకోలేకపోయాయి. కొనసాగుతున్న ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నెలకొన్న అనిశ్చితి, ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి, సెన్సెక్స్ 356 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 121.75 పాయింట్లు పెరిగి 24,119.30 వద్ద ముగిసింది.

ట్రేడింగ్ సెషన్‌లో ఫ్రంట్‌లైన్ సూచీల కంటే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.63%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.70% చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, రియల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, ఐటీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లు వెనుకబడ్డాయి. దీంతో సూచీల లాభాలు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ సూచీలో అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్, మారుతీ సుజుకీ ఇండియా అత్యధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. మరోవైపు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, ఇండిగో, ఐటీసీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీకి సమీప కాలంలో 24,000, 23,800 స్థాయిల వద్ద బలమైన మద్దతు ఉంది. అదే సమయంలో 24,200--24,300 స్థాయిల వద్ద నిరోధం ఎదురవుతోంది. అంతర్జాతీయంగా, హార్ముజ్ జలసంధిలో చిక్కుకున్న నౌకల భద్రత కోసం యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ఆపరేషన్ ఫ్రీడమ్' ప్రకటించడంతో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.39 శాతం తగ్గి 107.75 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. రాజకీయ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక సంకేతాల నేపథ్యంలో మార్కెట్లలో అనిశ్చితి కొనసాగవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## తమిళనాట ఫలితాల ప్రభావం.. సన్‌టీవీ షేర్లు 10% పతనం



**ముంబై:** తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో సినీ నటుడు విజయ్ టీవీకే పార్టీ అనూహ్యంగా దూసుకురావడం, అధికార డీఎంకే ఘోర వైఫల్యం నేపథ్యంలో సన్‌టీవీ నెట్‌వర్క్ షేర్లు పతనమయ్యాయి. ఓ దశలో సన్‌టీవీ షేరు విలువ బీఎస్ఈలో 9.5 శాతం మేర పతనమై రూ.547.55 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మార్కెట్ ముగిసే సమయానికి 5.38 శాతం నష్టంతో రూ.573 వద్ద ముగిసింది.

తమిళనాడులో గత కొన్ని దశాబ్దాలుగా అధికార పీఠం డీఎంకే, అన్నాడీఎంకే మధ్య చేతులు మారుతూ వస్తోంది. కానీ, ఈసారి ఎన్నికల్లో మాత్రం విజయ్ పార్టీ అనూహ్యంగా తెర పైకి వచ్చింది. 100కు పైగా స్థానాల్లో ఆ పార్టీ దూసుకెళుతోంది. అన్నాడీఎంకే రెండో స్థానంలో ఉండగా.. డీఎంకే ఏకంగా మూడో స్థానానికి పరిమితమైంది. దీంతో సన్‌టీవీ షేర్లు క్షీణించాయి. సన్‌టీవీ యజమాని అయిన కళానిధి మారన్ స్టాలిన్‌కు దగ్గరి బంధువు కావడం గమనార్హం.

మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమై ఓ దశలో దాదాపు వెయ్యి పాయింట్లు లాభపడిన సెన్సెక్స్.. దాదాపు 700 పాయింట్లు కోల్పోయింది. మధ్యాహ్నం 12.50 గంటలకు 319 పాయింట్ల లాభంతో 77,232 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 96 పాయింట్ల లాభంతో 24,094 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యునిలివర్, ఎల్అండ్‌టీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ లాభాల్లో కొసాగుతుండగా.. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టీసీఎస్, ఐటీసీ స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## ఐటీ వ్యయాలు పెంచుదాం..

ప్రభుత్వ రంగ బ్యాంకుల సన్నాహాలు

ఆంత్రోపిక్ మిథోస్‌తో సైబర్ ముప్పు నేపథ్యం




**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేయడానికి, ఖాతాదారుల డేటాను కాపాడేందుకు ఐటీ వ్యయాల పెంపునకు సిద్ధమవుతున్నాయి. ఆంత్రోపిక్ సంస్థకు చెందిన క్లాడ్ మిథోస్ ఏఐ టూల్ వల్ల ఆర్థిక డేటా భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్న ఆందోళనలే ఇందుకు నేపథ్యం. ఐటీ వ్యవస్థల సైబర్ సెక్యూరిటీ బలహీనతలను గుర్తించి, బయటపెట్టడంలో మిథోస్ అధునాతన సామర్థ్యాలు బలంగా ఉన్నందున.. బ్యాంకింగ్ వ్యవస్థలకు ముప్పు ఏర్పడుతుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ లోపాలు బయటపడిన తర్వాత, వాటిని ఆయుధంగా మార్చుకునే సమయం గతంలో 19 రోజులుగా ఉండగా, ప్రస్తుతం అది 72 గంటల కంటే తక్కువకు పడిపోయింది. ఈ నేపథ్యంలోనే బ్యాంకులు అప్రమత్తమయ్యాయి.

### మనుగడకు తప్పదు

సైబర్ దాడులను నిరోధించేందుకు ఐటీ వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐటీపై ఖర్చు పెంచనున్నట్లు పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఎండీ, సీఈఓ స్వరూప్ కుమార్ సాహా తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ సారి ఐటీ వ్యయాలు ఎక్కువగా ఉంటాయని, అందులో ప్రధాన భాగం సైబర్ భద్రతకే కేటాయిస్తామని యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వనీ కుమార్ స్పష్టం చేశారు.

# రోహిత్, రికెల్టన్ విధ్వంసం..

## భారీ లక్ష్యాన్ని ఊదేసిన ముంబై

వాంఖెడేలో లక్నోపై 6 వికెట్ల తేడాతో ముంబై గెలుపు

229 పరుగుల భారీ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించిన ముంబై

ఓపెనర్లు రోహిత్ (84), రికెల్టన్ (83) అర్ధశతకాలతో విధ్వంసం

లక్నో తరఫున నికోలస్ పూరన్ 21 బంతుల్లోనే 63 పరుగులతో మెరుపులు

మరో 8 బంతులు మిగిలి ఉండగానే ముంబై విజయం





**ముంబై:** ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖెడే స్టేడియంలో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఘనవిజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 229 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 8 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ (32 బంతుల్లో 83), రోహిత్ శర్మ (44 బంతుల్లో 84) వీరవిహారం చేసి ముంబై విజయాన్ని సులభతరం చేశారు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్‌కు లక్నో బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా నికోలస్ పూరన్ (21 బంతుల్లో 63; 1 ఫోర్, 8 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి మిచెల్ మార్ష్ (44), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) తోడవడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోరు చేసింది. ముంబై బౌలర్లలో కార్బిన్ బాష్ రెండు వికెట్లు తీశాడు.

భారీ లక్ష్య ఛేదనలో ముంబైకి ఓపెనర్లు రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 10.5 ఓవర్లలోనే 143 పరుగులు జోడించి మ్యాచ్‌ను లక్నో చేతుల్లోంచి లాగేశారు. ముఖ్యంగా రికెల్టన్ 8 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ ఔటయ్యాక తిలక్ వర్మ (11), సూర్యకుమార్ యాదవ్ (12) త్వరగానే పెవిలియన్ చేరినా, నమన్ ధీర్ (23 నాటౌట్), విల్ జాక్స్ (10 నాటౌట్) మిగిలిన పని పూర్తి చేసి ముంబైకి అద్భుత విజయాన్ని అందించారు.

## ఐపీఎల్‌లో నమ్మలేని ఘటన..

మార్క్ వుడ్‌కు ఓనర్ వింత ఆఫర్!

ఐపీఎల్‌లో తనకో వింత అనుభవం ఎదురైందన్న మార్క్ వుడ్

తీవ్ర జ్వరంతో బాధపడుతున్నా మ్యాచ్ ఆడమన్న ఓనర్

ప్రైవేట్ ఫ్లైట్ పంపిస్తానంటూ నమ్మలేని ఆఫర్ ఇచ్చారని వెల్లడి

ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించినట్టు వెల్లడి

బీబీసీ పాడ్‌కాస్ట్‌లో ఈ ఆశ్చర్యకరమైన విషయాన్ని పంచుకున్న ఇంగ్లండ్ పేసర్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ గురించి ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఒక ఫ్రాంచైజీ యజమాని మ్యాచ్ ఆడేందుకు తనను ప్రైవేట్ విమానంలో పంపిస్తానని ఆఫర్ చేశాడని వెల్లడించాడు. ఇటీవల బీబీసీకి చెందిన 'స్ట్రాటజిక్ టైమౌట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వుడ్ ఈ ఆశ్చర్యకరమైన అనుభవాన్ని పంచుకున్నాడు.

ఒక ఐపీఎల్ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల తర్వాత తనకు తీవ్రమైన జ్వరం వచ్చిందని, కనీసం మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నానని మార్క్ వుడ్ తెలిపాడు. "ప్రతి అరగంటకు ఒకసారి డాక్టర్ నా గదికి వచ్చి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేవారు. ఆ సమయంలో ఫ్రాంచైజీ యజమాని ఫోన్ చేసి 'ఎలా ఉంది? ఆడేందుకు సిద్ధంగా ఉన్నావా?' అని అడిగారు. నేను ఏమీ తినలేదని, తాగలేదని, మంచం మీద నుంచి లేవలేకపోతున్నానని చెప్పాను. దానికి ఆయన, 'మరో డాక్టర్‌ను పిలిపిద్దాం, అన్నీ చూసుకుందాం' అన్నారు" అని వుడ్ వివరించాడు.

ఆ మరుసటి రోజు యజమాని మళ్లీ ఫోన్ చేసి, "నేను ఒక ప్రైవేట్ విమానం పంపిస్తాను. నువ్వు అందులో వచ్చి మ్యాచ్ ఆడు. ఆ తర్వాత వెంటనే అదే విమానంలో నిన్ను తిరిగి నీ బెడ్ దగ్గరికి పంపిస్తాను" అని చెప్పినట్టు వుడ్ వెల్లడించాడు. ఆ ప్రతిపాదనకు తాను కూడా కాసేపు టెంప్ట్ అయ్యానని, తన తండ్రితో కూడా చర్చించానని, కానీ చివరికి ఆరోగ్యం దృష్ట్యా ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పాడు. అయితే, ఆ ఫ్రాంచైజీ యజమాని ఎవరనే విషయాన్ని మాత్రం వుడ్ బయటపెట్టలేదు.

మార్క్ వుడ్ తన ఐపీఎల్ కెరీర్‌లో 2018లో చెన్నై సూపర్ కింగ్స్, 2023లో లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. లక్నో తరఫున కేవలం 4 మ్యాచ్‌లలోనే 11 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు.

## స్వదేశానికి ఆర్సీబీ ఓపెనర్..



**న్యూఢిల్లీ:** పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకీలక బ్యాటర్ సేవల్ని కోల్పోయింది. ధనాధన్ ఆటతో శుభారంభాలు ఇచ్చే ఓపెనర్ ఫిల్ సాల్ట్ అనూహ్యంగా స్వదేశానికి పయనమయ్యాడు. వరసగా మూడు మ్యాచ్‌లకు దూరమైన సాల్ట్ గాయంతో బాధ పడుతుండడమే అందుకు కారణం. మెరుగైన చికిత్స కోసం ఈ డాషింగ్ బ్యాటర్ ఇంగ్లండ్‌కు వెళ్లాడు. దాంతో.. అతడు తిరిగి ఎప్పుడు ఆర్సీబీ స్క్వాడ్‌లో కలుస్తాడు? అనేది తెలియడం లేదు.

టాపార్డర్‌లో దంచికొడుతూ ఆర్సీబీ విజయాల్లో కీలకమైన ఫిల్ సాల్ట్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. వేలి గాయంతో బాధ పడుతున్న సాల్ట్ స్వదేశం వెళ్లాడు. అక్కడ స్కానింగ్ పరీక్షలు చేయించుకొని కోలుకున్నాక తిరిగొచ్చే అవకాశముంది. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ అనంతరం సాల్ట్ మైదానంలోకి దిగలేదు. దాంతో.. సాల్ట్‌కు ఏమైంది? అని అభిమానులు ఆందోళన చెందారు. వారు భయపడినట్టే ఈ విధ్వంసక ప్లేయర్ సీజన్ మధ్యలోనే స్వదేశం బాట పట్టాడు.

### ఓపెనర్‌గా బెథెల్

సాల్ట్ గైర్హాజరీలో విరాట్ కోహ్లీ జతగా కుర్రాడు జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్ ఆరంభించడం ఖాయమైనట్టే. దూకుడైన ఆటతో ప్రత్యర్థి బౌలర్లను భయపెట్టే సాల్ట్ అందుబాటులో లేకపోవడంతో చురుకైన ఫీల్డర్‌ను కూడా బెంగళూరు కోల్పోయింది. 18వ సీజన్‌లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన సాల్ట్.. 19వ ఎడిషన్‌లోనూ దంచేశాడు. కేవలం ఆరు ఇన్నింగ్స్‌ల్లోనే 168.33 స్ట్రయిక్ రేటుతో 202 రన్స్ సాధించాడు. ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్న ఆర్సీబీ మే 7న లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢీ కొట్టనుంది.

# లీగ్ దశ ముగుస్తున్నా ధోనీ జాడేది..

## చెన్నై ఎదురుచూపులు ఫలించేనా..!



న్యూఢిల్లీ: ఐపీఎల్ ప్రతి సీజన్‌లో అభిమానులకు పిచ్చెక్కించే ఎంఎస్ ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఇంకా అడుగే పెట్టలేదు. లీగ్ దశ ముగింపు దశకు చేరుకున్నా తాలా ఆటను ఫ్యాన్స్ మిస్సవుతున్నారు. ఆరంభ సీజన్ నుంచి వికెట్ల వెనకాల కుర్రాడిలా కదులుతూ.. ఫినిషర్‌గా సీఎస్కే విజయాల్లో కీలకమైన ధోనీ 19వ ఎడిషన్‌లో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ఇదుగో వస్తుండు.. అదుగో వస్తుండు అనే మాటలు వినిపిస్తున్నా.. ఈ మాజీ కెప్టెన్ ఎంట్రీపై సీఎస్కే యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయడం లేదు.

చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఆడడంపై నెలకొన్న అనిశ్చితికి తెరపడడం లేదు. మొన్నటికి మొన్న జట్టుతో పాటు హైదరాబాద్ వచ్చినా అతడు ఆడలేదు. రెండు రోజుల క్రితం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో రోహిత్ శర్మను కలిసిన ధోనీ.. తుది జట్టులో ఉంటాడని అందరూ అనుకున్నారు.

కానీ, ఆశ్చర్యంగా.. ఎల్ క్లాసికో మ్యాచ్‌కు ధోనీ, హిట్‌మ్యాన్ వరసగా రెండోసారి దూరమయ్యారు. మే 5న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ కోసం జట్టంతా ఢిల్లీ వెళ్లగా ధోనీ చెన్నైలోనే ఉండిపోవడం అతడి రాక మరింత ఆలస్యం కానుందనే వార్తలకు బలం చేకూర్చుతోంది.

### వయసూ కారణమే..!

పంతొమ్మిదో సీజన్ ముందు గాయపడిన ధోనీ.. కాలి పిక్క గాయం నుంచి కోలుకుంటున్నాడు. పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించకపోవడంతోనే ఐపీఎల్ ఆడడం లేదని సమాచారం. వయసు 44 ఏళ్లు కావడంతో ధోనీ ఫిట్‌గా మారేందుకు మరికొంత సమయం పట్టనుంది. దాంతో.. చెన్నైలోనే తాలా పునరావాస కేంద్రంలో ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుంటున్నాడు.

ఈ నేపథ్యంలో.. ధోనీ ఏదో ఒక దశలో అందుబాటులో ఉంటాడు అని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. పెద్దన్నలాంటి మహీ భాయ్ గైర్హాజరీలో రుతురాజ్ గైక్వాడ్ ఆరంభంలో తడబడినా ఎట్టకేలకు ట్రాక్‌లో పడ్డాడు. ఓపెనర్ శాంసన్.. మిడిలార్డర్‌లో ఉర్విల్, కార్తిక్ శర్మ.. పేసర్ అన్షుల్ కంబోజ్‌లు రాణిస్తుండగా చెన్నై నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక



**టాకీస్:** ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.

# విశ్వంభరలో త్రిష లుక్ విడుదల





**టాకీస్:** మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా ఈ పాత్ర చుట్టూనే సినిమా నెరేషన్ తిరిగే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే, ఈ పాత్రలో ఎక్కువ ఎమోషనల్ వెయిట్, డెప్త్ ఉండబోతుందని తెలుస్తోంది. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్‌కే పరిమితం కాకుండా, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా అవని పాత్ర ఉండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు 'విశ్వంభర' ఒక స్ట్రాంగ్ కంబ్యాక్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో పవర్‌ఫుల్ పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మరో మైలురాయిగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మెగాస్టార్ చిరంజీవి-త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన హైలైట్. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా మలచబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రానికి దర్శకుడు వశిష్ట విజువల్ ట్రీట్ ఇవ్వడానికి భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాయని సమాచారం. దీంతో 'విశ్వంభర' విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ అనిపించే స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో రూపొందుతోంది. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశముంది.

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



**టాకీస్:** దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ఫ్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?




**టాకీస్:** టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది.

# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

టాకీస్: బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా ఉన్నారు. యష్ 'టాక్సిక్'లో తారా సుతారియా ఓ కీలక పాత్రను పోషిస్తోన్న విషయం తెలిసిందే.



# నన్ను పెళ్లి చేసుకుంటావా అని శ్రీదేవి అడిగింది: రాజశేఖర్

**టాకీస్:** టాలీవుడ్ సీనియర్ నటుడు రాజశేఖర్ తన వివాహ బంధం వెనుక ఉన్న తెలియని కోణాలను తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. కెరీర్ ప్రారంభంలో అగ్ర కథానాయిక శ్రీదేవి తనను పెళ్లి చేసుకోవాలని కోరినట్లు ఆయన సంచలన విషయాన్ని వెల్లడించారు. అయితే, అప్పట్లో తమ కుటుంబంలో కుల కట్టుబాట్లు ఎక్కువగా ఉండటంతో సొంత కులం అమ్మాయినే చేసుకోవాలని తనపై తీవ్ర ఒత్తిడి ఉండేదని రాజశేఖర్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో తన మనసులోని మాటను నటి జీవిత వద్ద ప్రస్తావించగా, ఆమె ఇచ్చిన సమాధానం తనను కదిలించిందని చెప్పారు.

"నీకు ఇష్టమైన వ్యక్తిని పెళ్లి చేసుకో.. కానీ నేను మాత్రం జీవితాంతం ఒంటరిగానే ఉండిపోతాను" అని జీవిత చెప్పిందని... దీంతో, ఆమెపై గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. ఆ తర్వాత అన్ని అడ్డంకులను అధిగమించి జీవితను రాజశేఖర్ జీవిత భాగస్వామిగా చేసుకున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ఈ జంట టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ సెలబ్రిటీ కపుల్‌గా కొనసాగుతుండటం విశేషం.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341